

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

శుక్రవారం 06-03-2026 పేజీలు: 18


# పంచ గ్రామాల భూ సమస్య పై రాజకీయం..?

2వ పేజీలో



- మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న సమస్య
- రాజకీయ ప్రచారాస్త్రంగా వాడుకుంటున్న పార్టీలు
- ప్రభుత్వాలు మారిన తీరని సమస్య
- పేపర్ మీదే ఎన్నికల హామీలు
- నేతల మాటలపై వైకాపా విమర్శల విసురులు
- పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న పంచ గ్రామాల ప్రజలు

## నీటి అవసరాలపై ప్రణాళిక సిద్ధం చెయ్యండి

- నీటి డిమాండ్, సరఫరాపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



2 లో

## పోలీసుల సమక్షంలోనే నాపై దాడి..!



- తనపై జరిగిన దాడిని లోకేష్ మానిటరింగ్ చేశారు
- నన్ను అక్రమంగా అరెస్టు చేశారు
- చంద్రబాబు పతనం ప్రారంభమైంది
- అధికారం ఎవరికి శాశ్వతం కాదు
- మళ్లీ కాపుల ఓట్లతో అధికారంలోకి రావడం అసాధ్యం

(వార్త 6వ పేజీలో)

## షిప్ బిల్డింగ్ ఇండస్ట్రీస్ పార్కుతో కొత్త దశ..



- భారీ పెట్టుబడులకు వేదికగా షిప్ బిల్డింగ్ హెవీ ఇండస్ట్రీస్ పార్కు

3వ పేజీలో

## డ్రగ్స్ కేసులో కీలక నిందితుడు అరెస్టు..

- పెందుర్తి డ్రగ్స్ కేసులో కీలక మలుపు...
- ప్రధాన నిందితుడు కు అరదండల
- సాంకేతిక ఆధారాలతో నిందితుడుని పట్టుకున్న పెందుర్తి పోలీసులు



3వ పేజీలో

## పద్మనాభంలో విద్యార్థులతో వెట్టి చాకిరి

6వ పేజీలో



- చదువు కోవలసిన విద్యార్థులు చాకిరి..!
- పద్మనాభం లో మహా దారుణం.
- విధి నిర్వహణలో వార్డెన్ బరితెగింపు..
- మండల విద్యా శాఖ అధికారి అలసత్వం..
- జిల్లా యంత్రాగం చోద్యం..!

# పంచ గ్రామాల భూ సమస్య పై రాజకీయం.. ?

**● రాజకీయ ప్రచారాస్త్రంగా వాడుకుంటున్న పార్టీలు ● ప్రభుత్వాలు మారిన తీరని సమస్య పేపర్ మీదే ఎన్నికల హామీలు ● నేతల మాటలపై వైకాపా విమర్శల విసురులు ● మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న సమస్య - పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న పంచ గ్రామాల ప్రజలు**

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్‌లో దేవాదాయ శాఖ భూముల ఆక్రమణల సమస్య దశాబ్ధాలుగా అపరిష్కృతంగానే ఉంది. ఇందులో విశాఖకు సంబంధించి సింహాచలం దేవస్థానం భూముల సమస్య ప్రధానంగా చెప్పుకోవచ్చు. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులకు ప్రచార అస్త్రంగా ఈ సమస్య ఉపయోగపడుతూ వస్తుంది. అటు ప్రతిపక్షాలు కానీ లేదా అధికార పక్ష పార్టీలు కానీ, ఈ సమస్యను తలకెత్తుకుని రాజకీయం చేయడం పరిపాటిగా మారింది. మూడు దశాబ్దాలుగా, ఈ సమస్య సమస్యగానే మిగిలిపోయింది. అక్కడ ప్రజలకు ఎడారి లో ఎండమావిలో దాహం తీరే పరిస్థితిలాగా దాపురించింది . అధికారంలోకి రాకముందు ప్రతి పార్టీ తమ వల్లే ఈ సమస్య పరిష్కారం అవుతాదని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే, దీనిపై దృష్టి సారించి పరిష్కరించేందుకు అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తామని హామీలు ఇవ్వడం. తీరా అధికారంలోకి వచ్చాక వేర్వేరు మాటలు చెబుతూ, ఈ సమస్యకు పరిష్కార మార్గం చూపకుండా తప్పించుకునే ప్రయత్నం చేయడం సర్వసాధారణంగా మారిపోయింది. ఇంతకుముందు టిడిపి ప్రభుత్వం ఉన్న సమయంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అలాగే చేసింది. ఆ తర్వాత రాజశేఖర్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సమస్య అలాగే ఉండిపోయింది. మళ్లీ టీడీపీ రావడం సమస్య ముందుకు వెళ్లకపోవడం, ఆ తర్వాత జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావడం పరిస్థితులు చక్కదిద్దడానికి ప్రయత్నం చేస్తున్నామని చెప్పడం. వైసిపి ప్రభుత్వంతోనే పంచ గ్రామాల సమస్య పరిష్కారం అవుతుందని పేర్కొనడం, ఆ ప్రభుత్వం ఐదు సంవత్సరాల పూర్తవడం జరిగిపోయింది. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం జరిగింది. ఇప్పుడు కూడా మళ్లీ అదే పాత పాట. సమస్య పరిష్కరించేది ఎక్కడ కనిపించదు. హామీలు, భరోసాలు మాత్రం ఇస్తూ కాలయాపన చేయడం కొనసాగుతుంది. ఇటీవల అసెంబ్లీలో కూడా దీనిపై చర్చ జరిగింది. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు, తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఈ అంశంపై ప్రస్తావించడం జరిగింది. పంచ గ్రామాల భూ సమస్యకు పరిష్కారం చూపించాలని డిమాండ్ చేయడం కూడా జరిగింది. దేవస్థానం ధర్మకర్త అశోక్ గజపతిరాజు భూములు ఇవ్వడానికి అంగీకారం తెలిపారని, ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా భూములు ఇవ్వడానికి ముందుకు వచ్చిందని, ఇరువర్గాలు సానుకూలంగా ఉన్నప్పుడు ఇంకా సమస్య ఎందుకు పరిష్కారం కావడం లేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ సమస్య పరిష్కారానికి చొరవ చూపించాలని విన్నవించారు

**– ఎన్ని ప్రభుత్వాలు మారిన పరిష్కారం కాని సమస్య...**

రాష్ట్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా పంచ గ్రామాల భూ సమస్య అలాగే ఉండిపోయింది. అధికారంలోకి వచ్చిన ప్రతి పార్టీ ఈ సమస్యను రాజకీయంగా వాడుకున్నాయే తప్ప శాశ్వత పరిష్కారం చూపించలేదు. ఈ సమస్యపై అప్పటి ప్రభుత్వం 1996లో హౌస్ కమిటీ వేశారు, 2000లో చంద్రబాబునాయుడు 578 జీఓ, 2019లో 229 జీఓలు ఇచ్చారు. రాజశేఖర్‌రెడ్డి ఉచితంగా రెగ్యులర్ చేస్తానని చెప్పి 2004లో 578 జీవోను రద్దు చేశారు. 2014లో ఏయూలో జరిగిన తొలి మంత్రివర్గ సమావేశంలో పంచ గ్రామాల సమస్య పై అప్పటి ప్రభుత్వం సుదీర్ఘంగా చర్చించింది. ఇప్పటికే ఈ పంచ గ్రామాలలో 12,419 నిర్మాణాలను క్రమబద్ధీకరించడానికి రూ.5 వేల కోట్ల విలువైన 610 ఎకరాల భూమిని ఇవ్వడానికి సీఎం చంద్రబాబునాయుడు అంగీకరించడం జరిగిందని, భూముల క్రమబద్ధీకరణ ద్వారా వచ్చే ఆదాయం కూడా దేవస్థానానికే ఇస్తామని సీఎం పేర్కొన్నారని, యితే ఎప్పుడో వారంతా అక్కడ ఇళ్లు నిర్మించుకున్నారని, వాటికి మరమ్మతులు చేయడానికి కూడా అధికారులు అంగీకరించడం లేదని, అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడి త్వరగా పంచ గ్రామాల భూ సమస్యకు పరిష్కారం చూపించాలని అసెంబ్లీలో కూటమి ఎమ్మెల్యేలు డిమాండ్ డిమాండ్ చేయడం జరిగింది.

**– సింహాచలం దేవస్థానానికి 14 వేల ఎకరాలను దానంగా ఇచ్చిన విజయనగరం రాజులు..?**

రాష్ట్రంలో ఎండోమెంట్ శాఖ గుర్తింపు పొందిన దాదాపు అన్ని దేవాలయాల పరిధిలో ఈ సమస్య ఉంది. ఇందులో అతి పెద్ద సమస్య సింహాచలం దేవస్థానానిదే. ఈ దేవస్థానానికి విజయనగరం రాజులు 14 వేల ఎకరాలను దానంగా ఇచ్చారు. అందులో సింహాచలం ఆలయం చుట్టూ ఉండే 500 ఎకరాలకు పైగా ఆక్రమణకు గురయ్యాయి. పంచ గ్రామాల పంచాయితీ ఈ ఆక్రమణలన్నీ సింహాచల ఆలయ సమీపంలో ఉండే 5 గ్రామాలు పురుషోత్తపురం, వేపగుంట, అడవివరం, గోపాలపట్నం, చీమలాపల్లిలో ఉన్నాయి. ఆ గ్రామాల ప్రజలు తమ స్థలాల క్రమబద్ధీకరణ కోసం 25 ఏళ్లుగా ఎదురు చూస్తున్నారు. ఇదే పంచగ్రామాల సమస్యగా ప్రభుత్వ రికార్డులకు ఎక్కింది. ఈ పంచగ్రామాల సమస్యను పరిష్కరిస్తే దీని మోడల్ గా చేసుకుని ఇతర దేవాదాయశాఖ భూ వివాదాలన్ని పరిష్కరించే అవకాశం ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

**– 1996 లో మొదలైన సమస్య..**

పంచగ్రామాల్లో సుమారు 12 వేల ఎకరాలు సింహాచలం దేవస్థానానికి చెందుతాయంటూ 1996లో నాటి పెందుర్తి, విశాఖ రూరల్ తహశీల్దార్లు రైత్వారీ పట్టాలను జారీ చేయడంతో ఈ సమస్య మొదలైంది. 1976 నుంచి పంచ గ్రామాలుగా పిలిచే పురుషోత్తపురం, వేపగుంట, అడవివరం, గోపాలపట్నం, చీమలాపల్లిలో 1976 నుంచి సుమారు 12 వేల మంది వరకు భూములు కొనుగోలు చేసి ఇళ్లు, దుకాణాలు కట్టుకున్నారు. 1996 వరకు వీరికి ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాలేదు. ఆ తర్వాత అప్పటి తాసిల్దార్ జారీచేసిన రైత్వారీ పట్టాలతో అసలు సమస్య ప్రారంభమైంది. బాధితులు కొందరు హైకోర్టును ఆశ్రయించగా 2003లో చంద్రబాబు ప్రభుత్వం వీరికి క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పించింది. 1998 నాటి ధర ప్రకారం 70 శాతం సొమ్ము చెల్లించి తమ స్థలాలను కొందరు క్రమబద్ధీకరించుకున్నారు. అయితే ఇందులో తేడాలున్నాయంటూ అనంతరం ఏర్పడిన వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం 578 జీవోను రద్దు చేసింది. మరో కమిటీనీ వేసింది. ఆ కమిటీ నివేదిక ఇవ్వకముందే 2009 ఎన్నికలు రావడం, అవి ముగిసిన నాలుగు నెలల్లోనే రాజశేఖరరెడ్డి మరణించడంతో పంచ గ్రామాల భూ వివాదం మళ్లీ మొదటకొచ్చింది. 2014లో చంద్రబాబు ప్రభుత్వం విశాఖలో జరిగిన తొలి కేబినెట్‌లో పంచగ్రామాల భూ వివాదాన్ని పరిష్కరించడానికి తీర్మానించింది. భూముల క్రమబద్ధీకరణ నిమిత్తం 2019 ఎన్నికల ముందు 229 జీవోను విడుదల చేసింది. దీనిపై కొందరు హైకోర్టును ఆశ్రయించడం, ఈ లోగా ఎన్నికలు రావడంతో సమస్య అపరిష్కృతంగానే మిగిలిపోయింది. తర్వాత వైసీపీ ప్రభుత్వం వచ్చింది ఈ సమస్యపై కొత్త కమిటీ వేసింది. పంచ గ్రామాల సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. అయితే మరింత జాప్యం కావడం, అలాగే వైసిపి పాలన పూర్తి కావడంతో మళ్లీ సమస్య మొదటికి వచ్చింది. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఈ సమస్య సమస్యగానే ఉండిపోయింది.

## నీటి అవసరాలపై సమగ్ర ప్రణాళిక సిద్ధం చెయ్యండి

**– నీటి డిమాండ్, సరఫరాపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్**



**విశాఖపట్నం, మార్చి 05, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం నగరంలో పెరుగుతున్న జనాభా, పరిశ్రమల విస్తరణ దృష్ట్యా భవిష్యత్ నీటి అవసరాలను ముందుగానే అంచనా వేసి సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నగరానికి సంబంధించిన నీటి డిమాండ్, సరఫరా పరిస్థితులు మరియు భవిష్యత్ అవసరాలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, సీఈ సత్యనారాయణ రాజు, ఎస్ఈ రవికుమార్, ఇరిగేషన్, విస్కో తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ నగర తాగునీటి సరఫరా పరిస్థితి, భవిష్యత్ కార్యాచరణపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 2024 నాటికి విశాఖ నగర జనాభా సుమారు 24 లక్షలుగా ఉండగా రోజుకు సుమారు 453 ఎంఎల్డీ నీటి అవసరం ఉందని తెలిపారు. ప్రస్తుతం సుమారు 390 ఎంఎల్డీ నీటి సరఫరా జరుగుతోందన్నారు. 2025 నాటికి నీటి అవసరం 476 ఎంఎల్డీకి పెరగవచ్చని, 2040 నాటికి 726 ఎంఎల్డీ, 2055 నాటికి 836 ఎంఎల్డీకు చేరే అవకాశముందని అంచనా వేశారు. ప్రస్తుత సరఫరా సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకుంటే భవిష్యత్‌లో నీటి లోటు పెరిగే అవకాశముందని తెలిపారు. సమీక్షలో భాగంగా విశాఖలో అభివృద్ధి చెందుతున్న అర్సెల్లార్ మిత్తల్ నిప్పన్ స్టీల్ (ఏఎంఎన్ఎస్ ), హెచ్‌పీసీఎల్, ఏపీఐఐసీ పారిశ్రామిక పార్కులు, డేటా సెంటర్లు, ఎన్‌టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులు వంటి పరిశ్రమల నీటి అవసరాలపై కూడా చర్చించారు. 2026 నుంచి 2031 మధ్యకాలంలో పరిశ్రమలు, వ్యవసాయం, తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. భవిష్యత్ అవసరాలను తీర్చేందుకు ప్రత్యామ్నాయ వనరులను గుర్తించడం, రీసైకిల్ నీటి వినియోగాన్ని విస్తృతంగా పెంచడం, కొత్త ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. జీవీఎంసీ పరిధిలోని నీటి నిల్వ ట్యాంకుల మరమ్మతులు పూర్తి చేసి వాటిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని, మేఘాద్రి రిజర్వాయర్ గేట్ల మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నీటి నిర్వహణలో అంతర్జాతీయ అనుభవాలను అధ్యయనం చేసేందుకు సింగపూర్ వాటర్ సెంటర్ నిపుణులు విశాఖను సందర్శించనున్న నేపథ్యంలో కలెక్టర్ ప్రాథమిక సమీక్ష నిర్వహించారు. ఈ నెల 10వ తేదీన జరిగే కాన్ఫరెన్స్‌లో ప్రస్తుత నీటి నిర్వహణ విధానాలు, భవిష్యత్ కార్యాచరణ, ఆర్థిక ప్రణాళికలపై సమగ్ర వివరాలు సమర్పించాలని అధికారులకు సూచించారు.

## నారాయణ సేవకు అందరూ సహకరించాలి

**– అధ్యక్షులు పి ఐ బాలరాజు**



**ఆరిలోవ, మార్చి 5, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు వేర్ని దుర్గా నగర్ రామాలయం వద్ద నారాయణ సేవలో భాగంగా గురువారం మధ్యాహ్నం స్వర్గీయ వెలగా వెంకటరమణ జ్ఞాపకార్థం అతని కుమారుడు వెలగా వెంకట నరసింహారావు కుటుంబ సభ్యుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి వేర్నిదుర్గానగర్ గ్రామ అధ్యక్షులు. పి ఐ బాలరాజు వైస్ ప్రెసిడెంట్ ఒశెట్టి సాయిగురుమూర్తి, కార్యదర్శి గుర్తుర్తి శివప్రసాద్ ఆర్గనైజర్ చింతలపూడినాగేశ్వరరావు, లైసెట్టి భుజంగరావు, గుర్తుర్తి జోగా రావు, లక్కోజు ఈశ్వరమ్మ కోరాకులలక్ష్మి, జంధ్యం కనకమహాలక్ష్మిపిల్లిరమణ్మ, పద్మ తానారి పైడమ్మ పి లుధియమ్మ, ఈపు వరలక్ష్మి, సాయి సేవకులు మహిళలు ప్రతినిధి, ఒశెట్టి అప్పలరాజు, మహిళలు పాల్గొన్నారు.

# చోరీ కేసు ఛేదించిన పీఎంపాలెం క్రైం పోలీసులు...

**- నేరాల కు పాల్పడిన ముగ్గురు నిందితులు అరెస్ట్ - బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం - నిందితులను రిమాండ్ కు తరలింపు - పీఎంపాలెం క్రైం పోలీసులు పనితీరు పై సీపీ ప్రశంసలు**

**మధురవాడ, మార్చి 05, మేజర్‌న్యూస్:** మధురవాడ పి.ఎం.పాలెం క్రైమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో తాళాలు వేసి ఉన్న ఇంట్లో చోరీ చేసిన ముగ్గురు నిందితులను క్రైం పోలీసులు అరెస్టు చేసి చోరీ సొత్తును పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు. కొమ్మది జంక్షన్ సమీపంలోని అయ్యప్ప నగర్, వివేకానంద కాలనీ, డోర్ నంబర్ 11-114/6లో నివసిస్తున్న బొడ్డేటి అప్పలరాజు విద్యుత్ శాఖలో పనిచేసి సంవత్సరం క్రితం పదవీ విరమణ పొందారు. ఈ ఏడాది ఫిబ్రవరి 2న ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి రామేశ్వరం నుంచి తిరువనంతపురం వరకు తీర్థయాత్రకు వెళ్లారు. ఫిబ్రవరి 4న తిరిగి ఇంటికి చేరుకుని గ్రిల్ గేట్ తెరిచినప్పుడు ప్రధాన తలుపు తాళం విరగబడి ఉండటం గమనించారు. ఇంట్లోకి వెళ్లి చూసేసరికి అల్మారాను తెరిచి ఉంచి ఉండగా బంగారం, వెండి ఆభరణాలు కనిపించకపోవడం గుర్తించారు. ఇందులో ఒక బంగారు నెక్లెస్, ఒక హారం, నాలుగు గొలుసులు, చెవి ఉంగరాలు రెండు జతలు, నాలుగు బంగారు ఉంగరాలు, రెండు నల్ల బీడెడ్ గొలుసులు, ఒక అంజి ఉంగరం, రెండు కంకణాలు తదితర ఆభరణాలు చోరీకి గురయ్యాయి. మొత్తం సుమారు 29 తులాల బంగారం (335 గ్రాములు), 101 తులాల వెండి (1177 గ్రాములు) చోరీ అయ్యాయి. వీటి విలువ సుమారు ఎనిమిది లక్షల రూపాయలుగా అంచనా. గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసి పరారైనట్లు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా ఫిర్యాదుదారుడు కుటుంబ సభ్యులు, ఇరుగుపొరుగు వారి కాల్ వివరాలను పరిశీలించగా పెనుగుర్తి శ్రీదేవి




అనుమానాస్పదంగా తరచూ మాట్లాడుతున్నట్లు గుర్తించారు. ఆమె తరచూ ఫోన్ సిమ్‌లు మారుస్తూ కోడూరు ప్రసాద్ బాబుతో నేరానికి ముందు, తర్వాత పలుమార్లు మాట్లాడినట్లు పోలీసులు గుర్తించారు. నేరం జరిగిన తర్వాత ప్రసాద్ బాబు ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడం కూడా అనుమానం కలిగించింది. దీనిపై ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిందితుల కదలికలపై నిఘా పెట్టారు. నగర క్రైమ్ విభాగం ఉప పోలీస్ కమిషనర్ కె.లతా మాధురి, సహాయ పోలీస్ కమిషనర్ ఎ.నరసింహమూర్తి ఆదేశాల మేరకు నార్త్ సబ్ డివిజన్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ బి.ఎస్.ఎస్. ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఏర్పాటైంది. ఈ బృందం మార్చి 3న ఎంవీవీ సిటీ -- పనోరమ రోడ్డు కూడలి మధ్య పెనుగుర్తి శ్రీదేవిని, ఎంవీవీ సిటీ కార్మికుల యార్డు వద్ద సవదాన హరికృష్ణను అదుపులోకి తీసుకుంది. అనంతరం మార్చి 5న పనోరమ హిల్స్ సమీపంలో కోడూరు ప్రసాద్ బాబును అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి చోరీకి గురైన 335 గ్రాముల బంగారం, 1177 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే చోరీకి ఉపయోగించిన కట్టర్,









స్క్రూ డ్రైవర్, కట్టింగ్ ప్లయర్ వంటి పరికరాలు, ఒక ద్విచక్ర వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం వారిని రిమాండ్‌కు తరలించింది. ఈ కేసును ఛేదించడంలో నార్త్ సబ్ డివిజన్ క్రైమ్ విభాగానికి చెందిన సీఐ ప్రకాష్,ఎస్సై సూర్య ప్రకాష్ రావు, శ్రీనివాసరావు, షరీఫ్‌తో పాటు పోలీస్ సిబ్బంది నాగరాజు, చంద్రశేఖర్, రవి, అప్పలరాజు కీలక పాత్ర పోషించారు.వీరి పనితీరు పై సీపీ హర్షం వ్యక్తం చేశారు.

## షిప్ బిల్డింగ్ హెవీ ఇండస్ట్రీస్ పార్క్ ఏపీ ఏర్పాటు



**విశాఖపట్నం, మార్చి 05, మేజర్‌న్యూస్:** రాష్ట్ర సముద్ర రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలకమైన నిర్ణయం తీసుకుంది. దుగరాజపట్నంలో ప్రపంచ స్థాయి నౌకా నిర్మాణం, నౌకా మరమ్మత్తు మరియు అనుబంధ సముద్ర పరిశ్రమల మౌలిక వసతుల అభివృద్ధి కోసం షిప్ బిల్డింగ్ ఽ హెవీ ఇండస్ట్రీస్ పార్క్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ ను ప్రత్యేక ప్రయోజన వాహక సంస్థగా ఏర్పాటు చేయడానికి ఆమోదం తెలిపింది. ఈ వ్యూహాత్మక నిర్ణయం ఆంధ్రప్రదేశ్ సముద్ర రంగానికి మహత్తర ప్రోత్సాహాన్ని అందించడమే కాకుండా, రాష్ట్రాన్ని దేశంలో ప్రముఖ నౌకా నిర్మాణ మరియు హెవీ ఇండస్ట్రీస్ కేంద్రంగా నిలబెట్టే దిశగా కీలక అడుగుగా నిలుస్తుంది. దీని ద్వారా భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు కలగడంతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి ఊతం లభిస్తుంది. ఈ ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు మరియు విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సంయుక్తంగా 50:50 నిష్పత్తిలో ప్రత్యేక ప్రయోజన వాహక సంస్థగా అమలు చేయనున్నాయి. ఈ కార్యక్రమం భారత ప్రభుత్వ షిప్ బిల్డింగ్ ఫైనాన్సియల్ అసిస్టెన్స్ పాలసీ పథకం కింద చేపడుతుండగా, సంబంధిత మార్గదర్శకాల ప్రకారం వ్యూహాత్మక షిప్‌యార్డ్ భాగస్వామిని ఎంపిక చేయనున్నారు. దుగరాజపట్నం షిప్‌బిల్డింగ్ క్లస్టర్ భారతదేశ నౌకా నిర్మాణ మరియు మరమ్మత్తు రంగాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించనుంది. అనుబంధ పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడుతూ, పెద్ద ఎత్తున ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధి అవకాశాలను సృష్టించడమే కాకుండా, దక్షిణ భారత తీర ప్రాంత పారిశ్రామికీకరణకు దోహదం చేయనుంది. రూ29,662 కోట్ల అంచనా వ్యయంతో, నెల్లూరు జిల్లాలో 2,000 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చెందనున్న ఈ ప్రాజెక్టు రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి పెరుగుదలకు గణనీయమైన తోడ్పాటు అందించనుంది. 974 కిలోమీటర్ల విస్తారమైన తీరరేఖను వినియోగించుకుంటూ, దిగుమతులపై ఆధారాన్ని తగ్గిస్తూ, దేశీయ మరియు అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటోంది. ఈ సమగ్ర సముద్ర పరిశ్రమ కేంద్రంలో నాలుగు డ్రై డాక్స్, షిప్ లిఫ్ట్ సదుపాయాలు మరియు అత్యాధునిక మౌలిక వసతులు ఏర్పాటు చేయనున్నారు. సంవత్సరానికి 1.2 మిలియన్ గ్రాస్ టన్నేజ్ నౌకా నిర్మాణ సామర్థ్యాన్ని సృష్టించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టు రూపకల్పన చేశారు. ఇది భారతదేశం యొక్క మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాన్నికి మరింత బలం చేకూర్చనుంది. అలాగే ప్రాంతీయ పరిశ్రమలకు లాజిస్టిక్స్ వ్యయాన్ని తగ్గించి తయారీ, వాణిజ్యం మరియు ఎగుమతులకు పోటీ శక్తిని పెంచనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా నౌకా భాగాల తయారీదారులు, సముద్ర పరికరాల సరఫరాదారులు మరియు లాజిస్టిక్స్ సేవల సంస్థల నుండి ?8,000 నుండి ?10,000 కోట్ల వరకు అనుబంధ పెట్టుబడులు వచ్చే అవకాశముంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి ఈ ప్రాజెక్టుని ముందుకు తీసుకు వెళ్ళడంలో పోర్ట్ చైర్ పర్సన్ డా ఎం అంగముత్తు అనిర్వచనీయమైన కృషి చేసారు.

## డ్రగ్స్ కేసులో కీలక నిందితుడు అరెస్టు..

**- పెందుర్తి డ్రగ్స్ కేసులో కీలక మలుపు... - ప్రధాన నిందితుడు కు అరదండలు - సాంకేతిక ఆధారాలతో నిందితుడుని పట్టుకున్న - పెందుర్తి పోలీసులు**





**పెందుర్తి, మార్చి 05, మేజర్‌న్యూస్:** విశాఖ పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన డ్రగ్స్ ఎండిఎంఏ మత్తు పదార్థాల కేసులో పరారీలో ఉన్న బెంగుళూరుకు చెందిన ప్రధాన నిందితుడుని ఎట్టకేలకు పెందుర్తి పోలీసులు అరెస్ట్ చేశారు. గత నెల 22వ తేదీన పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన తనిఖీలలో నిషేధిత డ్రగ్స్ మత్తు పదార్థం తమ వద్ద ఉంచుకున్న నలుగురు యువకులను పోలీసులు అరెస్ట్ చేసి కోర్టు ఆదేశాల మేరకు న్యాయస్థాన రిమాండ్‌కు తరలించారు. ప్రస్తుతం వారు కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్నారు. అరెస్ట్ అయిన వారు షేక్ మొహమ్మద్ తాహీర్ (24), ఉల్లి రవితేజ (25), రెగులవలస సునీల్ కుమార్ (25), సబ్బవరపు సుజేష్ జార్జ్ (26) గా పోలీసులు తెలిపారు.వీరి విచారణలో బెంగుళూరు దక్షిణ ప్రాంతానికి చెందిన ప్రశాంత్ ప్రకాష్ అలియాస్ శంకర్ (25) అనే వ్యక్తి ఈ మత్తు పదార్థాలను సరఫరా చేసినట్లు వెల్లడైంది. దీంతో పెందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్ సూచనల మేరకు ప్రత్యేక బృందాలు అతని కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సాంకేతిక ఆధారాల సహాయంతో అతని ఆచూకీ కనుగొన్న ఎస్సై స్వామి నాయుడు నేతృత్వంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం గురువారం న్యాయస్థానం ముందు హాజరు పరచగా రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు వెల్లడించారు.




## గంజాయి నిందితుడికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష

**- కోర్టు తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**



**కొత్తకోట (అనకాపల్లి), మార్చి 05, మేజర్‌న్యూస్:** మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా అనకాపల్లిని తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, గంజాయి స్మగ్లర్లకు కఠిన శిక్షలు పడేలా చేయడంలో రాజీ పడేది లేదని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా స్పష్టం చేశారు. జిల్లాలోని కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధిలో 2017లో జరిగిన 138 కిలోల గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడికి శిక్ష పడటంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మతేజ పెట్రోల్ బంక్ సమీపంలో 2017 మార్చి 11వ తేదిన గంజాయి అక్రమ రవాణా చేస్తూ వఠ్రీ నర్సింగరావు పట్టుబడ్డారు. సుమారు 138 కిలోల గంజాయి (6 పీవీసీ బ్యాగులు), ఒక ఇటియోస్ కారు (ఏపీ 31 సీఎన్ 2158), ఒక మోటార్ సైకిల్ (ఏపీ 31 సీజే 8197) స్వాధీనం చేసుకున్నారు. చోడవరం 9వ అదనపు జిల్లా కోర్టు జడ్జి ఎం.హరినారాయణ నిందితుడైన వఠ్రీ నర్సింగరావు (43సం.,లు)కు 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.1,00,000/- జరిమానా విధిస్తూ బుధవారం తీర్పునిచ్చారన్నారు.? ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పక్కా ఆధారాలతో చార్జ్ షీట్ దాఖలు చేసిన అప్పటి కొత్తకోట ఎస్.ఐ డి.శేఖరం, వారి సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. అలాగే, ఫోరెన్సిక్ రిపోర్టులు, సాక్ష్యాధారాలను కోర్టులో సమర్థవంతంగా ప్రవేశపెట్టిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సి.హెచ్.సూర్యనారాయణని, కోర్టు మోనిటరింగ్ సెల్ సిబ్బందిని కొనియాడారు.?"గంజాయి సాగు, విక్రయం లేదా రవాణా వంటి చర్యలకు పాల్పడే వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మాదక ద్రవ్యాల నియంత్రణలో ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని, పాత కేసుల్లో కూడా నిందితులకు శిక్షలు పడేలా నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు.?నిందితుడికి శిక్ష పడటం ద్వారా అక్రమ రవాణాకు పాల్పడే వారిలో భయం కలుగుతుందని, ఇది జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు ఎంతో దోహదపడుతుందని జిల్లా పోలీస్ యంత్రాంగం ఈ సందర్భంగా పేర్కొంది.

## పదోన్నతి పొందిన కార్యదర్శికి ఘనంగా వీడ్కోలు



**చోడవరం(రావికమతం), మార్చి 5, మేజర్‌న్యూస్:** చోడవరం మండలం వెంకన్నపాలెం పంచాయతీ కార్యదర్శి గంగాధర్ కు గ్రామస్తులు సహచర కార్యదర్శులు గురువారం ఘనంగా సన్మానించారు.. వెంకన్నపాలెం పంచాయతీ అభివృద్ధికి, త్రాగునీరు సరఫరా, పారిశుధ్య మెరుగు, విశేషంగా కృషి చేసిన కార్యదర్శి గంగాధర్ కు గ్రేడ్ 2 కార్యదర్శిగా పదోన్నతి లభించింది. ఈ మేరకు ఆయనను ఇదే మండలం లక్కవరం పంచాయతీ కార్యదర్శిగా నియమితులయ్యారు. రిలీవ్ అవుతున్న కార్యదర్శి గంగాధర కు ఘనంగా వీడ్కోలు పలికారు.

## కుంచంగిలో భూ ఆక్రమణలకు రెవెన్యూ బ్రేక్

**- వీఎంఆర్డీఏ లేఅవుట్ మిగులు భూముల లెక్క చూస్తాం**

**- భూముల రక్షణకు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తాం**

**- తహశీల్దార్ ఆనందరావు**



సూర్య

రూ.ఐదు కోట్లు ప్రభుత్వ భూమిపై నాయకుల కన్ను



**అనకాపల్లి, మార్చి 5, మేజర్‌న్యూస్:** మండలంలోని కుంచంగి గ్రామ రెవెన్యూ పరిధిలోని వీఎంఆర్డీఏ లేఅవుట్ మిగులు భూములలో ఆక్రమణ విషయమై నేటి దినపత్రిక సూర్యలో 'రూ.ఐదు కోట్లు ప్రభుత్వ భూమిపై నాయకుల కన్ను' శీర్షికన బుధవారం కథనం ప్రచురితమైంది. ఈ కథనంపై అనకాపల్లి మండల తహశీల్దార్ స్పందించి ఆక్రమణలను తొలగించాలని ఆదేశించడంతో ఆర్ఐ శివకుమార్ ఆద్వర్యంలో రెవెన్యూ బృందం అక్రమ నిర్మాణాన్ని నేలమట్టం చేశారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ కుంచంగి రెవెన్యూ పరిధిలో సుమారు రెండున్నర ఎకరాల మిగులు భూమి ఉందని మా నోటీసుకు వచ్చిందని, సదరు భూమి లెక్క చూసి హద్దులు గుర్తించి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ రెవెన్యూ హెచ్చరిక బోర్డు త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు.మండలంలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు రెవెన్యూ అధికారులు సిద్దంగా ఉన్నామని, ఆధారాలతో ప్రభుత్వ భూమి ఆక్రమణలు ఉంటే లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు.

## అభా ఐడిపై ప్రజలకు అవగాహన అవసరం

**- ప్రతి వ్యక్తి వైద్య రికార్డులు డిజిటల్ రూపంలో భద్రపడతాయి - దేశంలోని ఎక్కడైనా సులభంగా ఉపయోగించుకోవచ్చు - జిల్లాలో 17 లక్షల 18 ప్లస్ జనాభాకు 15 లక్షల అభా ఐడీలు రెడీ - 85 శాతం జనరేట్ చేశాం - డీ ఎం అండ్ హెచ్ఓ హైమావతి**



**అనకాపల్లి, మార్చి 5, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ప్రజల ఆరోగ్య సమాచారాన్ని డిజిటల్ విధానంలో భద్రపరచడానికి అయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (అభా)ఐడిను ప్రవేశపెట్టిందని, అభా ఐడీపై ప్రజలకు అవగాహన అవసరమని జిల్లా వైద్య ఉ ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎం. హైమవతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక గుర్తింపు సంఖ్య ద్వారా ప్రతి వ్యక్తికి సంబంధించిన వైద్య రికార్డులు డిజిటల్ రూపంలో భద్రపడి, అవసరమైనప్పుడు దేశంలోని ఎక్కడైనా సులభంగా ఉపయోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. దీనివల్ల రోగులకు చికిత్స అందించడం మరింత సులభం అవుతుందన్నారు. అందువల్ల జిల్లాలోని ప్రజలందరూ తమకు సమీపంలోని గ్రామ/వార్డు సచివాలయం పరిధిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్పీలను సంప్రదించి అభా ఐడిను ఉచితంగా సృష్టించుకోవాలని ఆరోగ్య శాఖ విజ్ఞప్తి చేశారు. అభా ఐడి ఉండడం వల్ల వ్యక్తిగత ఆరోగ్య రికార్డులు డిజిటల్ రూపంలో భద్రంగా నిల్వ ఉంటాయని, ఆసుపత్రులకు వెళ్లినప్పుడు వైద్య చరిత్రను సులభంగా పొందవచ్చు అని, లి ప్రభుత్వ ఆరోగ్య సేవలను మరింత సులభంగా పొందవచ్చు అని, ముఖ్యముగా అనకాపల్లి జిల్లాలో 17,52,276 (18 ప్లస్ జనాభా) 14,82,323 మంది ప్రజలకు అభా ఐడీ రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటికే అభా ఐడీలు 85 శాతం జనరేట్ అయ్యాయన్నారు. త్వరలో వెయ్యబోవు హెచ్పీవీ వ్యాక్సిన్ కు సంబందించి 14-15 సంవత్సరాలు లోపు బాలికలు అభా ఐడీని తప్పని సరిగా జనరేట్ చేసుకొని ఉండాలన్నారు. కావున జిల్లాలోని ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని వినియోగించుకొని అభా ఐడి జనరేట్ చేసుకొని, హెచ్పీవీ వ్యాక్సిన్ వేసుకోవాలని జిల్లా వైద్య ఉ ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎం. హైమవతి ప్రజలను కోరుతున్నారని పేర్కొన్నారు.

## ఉదయం 5 తర్వాత వచ్చిన వారికి ఉపాధి పని ఇవ్వక వెనుతిరిగిన వేతన దారులు



**రావికమతం, మార్చి 5, మేజర్‌న్యూస్:** మండలంలో చీమలపాడు పంచాయతీ లో మూడేళ్లమ్మ చెరువు లో ఉదయం 5 గంటల తర్వాత వచ్చిన తమకు పని ఇవ్వటం లేదని వేతన దారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ చెరువులో ఉపాధి పనులకు ఉదయం ఐదు గంటలకు రావాలని ఫీల్డ్ అసిస్టెంట్ తెలిపారని కూలీలు తెలిపారు. ఆలస్యంగా వచ్చిన వారిని పని ఇవ్వకుండా పంపిస్తున్నారని పలువురు కూలీలు వాపోయారు. పంచాయతీలో శివారు గ్రామాల నుంచి పనిలో పాల్గొనటకు వందమంది వరకు వేతనదారులు సిద్ధమయ్యామని. రహదారి లేని గిరిజన గ్రామాలు కావడం వలన పనిలో రావడానికి కాస్త ఆలస్యమైన పని ఇవ్వలేదని వేతనదారులు వాపోయారు. ఈ ప్రాంతంలో మొబైల్ సిగ్నల్ అంతంత మాత్రమే అయినందున వందమంది వేతనదారులకు తాను ఒకరినే ముఖ ఆధారిత హాజరు తీసుకోవలసి ఉన్నందున కాస్త తొందరగా రమ్మంటున్నామని ఫీల్డ్ అసిస్టెంట్ తెలిపారు. వేతన దారులను తిప్పి పంపడం తమ అభిమతం కాదని వివరించారు.




## ఎల్.కోటలో ముమ్మర వాహన తనిఖీలు పాల్గొన్న డిఎస్పి



**లక్కవరపు కోట మార్చి 5 (మేజర్ న్యూస్) :** మండలం లోని సంత పేట జంక్షన్ వద్ద విశాఖపట్నం అరకు ప్రధాన రహదారి పై గురువారం ఎల్ కోట పోలీస్‌లు వాహనాల తనిఖీ సంబందించిన స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలలో విజయనగరం డి ఎస్ పి ఆర్ గోవింద రావు రూరల్ సిఐ ఎల్.అప్పలనాయుడు పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రతి వాహనం ని క్షుణ్ణము పరిశీలించి వాహన దారులకు పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా డి ఎస్ పి మాట్లాడుతూ వాహనం నడిపే టప్పుడు వాహన యాక్ట్ ప్రకారం అన్ని పేపర్ లు కలిగి ఉండాలి అని నిబంధనలు పాటిస్తూ వాహనం నడపాలి అని గంజాయి ఇతర మాధక ద్రవ్యాలు అక్రమ రవాణా చేయకూడదు అన్నారు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తే శిక్షలు తప్పవు అని హెచ్చరించారు మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదం కొని తెచ్చుకోవద్దు అన్నారు జిల్లా లో లా ఒ ఆర్డర్.కి ఎవరు ఇబ్బంది కలిగించినా పోలీస్‌లు తగిన చర్యలు తీసుకుంటారు అని లా అండ్ ఆర్డర్ పరి రక్షణ లో ప్రజలు పోలీస్‌లకు ప్రజలు సహకరించాలి అని విజ్ఞప్తి చేశారు. ఈ తనికీలలో సిబ్బంది పాల్గొన్నారు.

## ఫేస్ యాప్‌లతో ఉపాధి హామీ పనులకు ఆటంకం

**- మార్చి 9న ఎంపీడీఓ కార్యాలయం వద్ద ధర్నా**
**- సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు**



**బాడంగి, మార్చి 5, మేజర్ న్యూస్ :** మండలంలోని గొల్లాది గ్రామంలో ఉపాధి హామీ పనులను సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పరిశీలించారు. ఫేస్ యాప్ సమస్యల కారణంగా కార్మికులకు పనిదినాలు నమోదు కావడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పి. శంకర్రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు సింగిరెడ్డి గోపాలు మాట్లాడుతూ ఫేస్ యాప్ పనిచేయకపోవడంతో అనేక మంది కార్మికులకు వేతనాలు అందకపోవచ్చనే భయం నెలకొన్నదన్నారు. భీమవరం, గొల్లాది, మల్లంపేట గ్రామాల కార్మికులు ఈ సమస్యతో తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ఉపాధి హామీ పనులను రక్షించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు బాడంగి ఎంపీడీఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. మండలంలోని ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# దమ్మున్న ఆట.. దుమ్ము రేపుతోంది

**- విశాఖ, విజయనగరం జిల్లాల నుంచి బరిలో 40 జట్లు - కొత్త చెరుకుపల్లిలో కబడ్డీ పోటీలు ప్రారంభం**
**- జిల్లా డిసిసిబి మాజి అధ్యక్షులు సరగడ రమేష్ ఆధ్వర్యంలో - పోటీలను ప్రారంభించిన భోగాపురం సిఐ దుర్గాప్రసాద్**







**భోగాపురం, మార్చి 5, మేజర్ న్యూస్ :** బరిలో దిగడమే తడువు.. పెట్టిన కూత ఆపకముందే ప్రత్యర్థి బలాన్ని దెబ్బ కొడుతూ సత్తా చాటడం.. కూత పెడుతూ వచ్చే ప్రత్యర్థిపై అనూహ్య దాడితో పాయింట్లు సాధించడం.. ఇలా ప్రతి సన్నివేశం ఆ ప్రాంగణమంతా కబడ్డీ కబడ్డీ అంటూ దుమ్ము రేపుతోంది. భోగాపురం మండలం కొత్త చెరుకుపల్లి గ్రామంలో విజయనగరం జిల్లా డీసీసీబీ మాజి అధ్యక్షులు సరగడ రమేష్ ఆధ్వర్యంలో విజయనగరం విశాఖపట్నం జిల్లాలకు చెందిన సుమారు 40 జట్లు కబడ్డీ క్రీడా పోటీల్లో పాల్గొన్నాయి. తన తల్లిదండ్రులైన సరగడ సూర్యనారాయణ, తోగాలమ్మ జ్ఞాపకార్థం మేర ఈ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను భోగాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ కూన దుర్గాప్రసాద్ ప్రారంభించి జట్టులో ఉన్న క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ మూడు రోజులు పాటు జరిగే ఈ పోటీలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని క్రీడలు ఒక స్ఫూర్తిదాయకంగా ఈ ప్రాంతంలో చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పాపారావు, సరగడ సూరిబాబు చిత్ర ఆనందరావు, స్థానిక సర్పంచ్ రిక్క అప్పలనరసయ్య, గుడివాడ సర్పంచ్ ప్రతినిధి సురేష్ రెడ్డి, కొండపు ఈశ్వరరావు, రాయి ఈశ్వరరావు, గంట నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డివాములు అగ్నికి ఆహుతి



**చీపురుపల్లి మార్చి 5 మేజర్ న్యూస్ :** అగ్నిమాపక శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆరుగాలం పండించిన పంటతోపాటు ప్రస్తుతం సాగు చేస్తున్న జొన్న పంట సైతం అగ్నికి ఆహుతి అయ్యిందంటూ రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీపురుపల్లి పట్టణ పరిధిలోని స్థానిక రామాంజనేయ రైస్ మిల్ వెనుక భాగంలో కొంతమంది రైతులు పంటలను సాగు చేసుకోవడంతో పాటు పాడి పరిశ్రమ కొరకు అవసరమైన గడ్డి నిలవలను ఏర్పాటు చేశారు. గురువారం మధ్యాహ్నం ఒంటి గంటన్నర సమయానికి ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక అధికారులకు ఫోన్ చేసినప్పటికీ కనీసం స్పందించలేదని సంబంధిత రైతులు వాపోయారు. అగ్నిమాపక అధికారులు పట్టించుకోకపోవడం వలన ఏడాది మొత్తం తాము సంపాదించుకున్న సంపద కాళీ బూడిద పాలయింది అంటూ సమీప రైతులు తెలిపారు. అగ్నిమాపక అధికారుల నిర్లక్ష్యం కారణంగా తన జీవనోపాధి పోయిందంటూ సంబంధిత రైతు వాపోయాడు. ప్రమాదం సంభవించిన వెంటనే స్థానిక అగ్నిమాపక అధికారులకు ఫోన్ చేసినప్పటికీ స్థానిక అగ్నిమాపక అధికారి అధికారిక కార్యక్రమంలో వేరే ప్రాంతంలో ఉండడం వలన రాజాం అగ్నిమాపక అధికారులకు సమాచారం అందజేశారు. ఈ సమాచారాన్ని అందుకున్న రాజాం అగ్నిమాపక అధికారులు ఆరాతీస్తూ నిర్లక్ష్యం చేయడం వలన అప్పటికే జరగవలసిన నష్టం జరిగిపోయింది అంటూ రైతులు వాపోతున్నారు. సంబంధిత రాజాం అగ్నిమాపక అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. మంటలు ప్రారంభమైన మూడు గంటల పాటు అగ్నిమాపక అధికారులు సంఘటనా స్థలానికి చేరుకోవడం పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. కాలినవి గడ్డివాములే అయినప్పటికీ పక్కనే గల జొన్న పంట సైతం మంటలకు గురై నష్టపోవలసిన దుస్థితి ఏర్పడిందని పలువురు రైతులు చెబుతున్నారు.

## బాలికల ఉచిత హాస్టల్ వసతి కోసం ఎన్రోల్మెంట్ డ్రైవ్



**బాడంగి, మార్చి 5, మేజర్ న్యూస్ :** మండలంలోని బాలికల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న ఉచిత హాస్టల్ వసతి సదుపాయాలపై అవగాహన కల్పిస్తూ ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ప్రత్యేక ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావు, పీడీ రత్నాకర్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని అల్లువాని వలస తెర్లాం మండలంలోని కూనాయి వలస తదితర వివిధ గ్రామాల్లో చదువుతున్న బాలికలు, వారి తల్లిదండ్రులకు హాస్టల్ సదుపాయాల గురించి వివరించారు. విజయనగరం జిల్లాలో 9వ, 10వ తరగతులు మరియు ఇంటర్ చదువుతున్న బాలికలు పీఎంఎస్ఆర్ఐ జడ్పీ పాఠశాల ఆవరణలో ఉన్న ఉచిత హాస్టల్ వసతిని వినియోగించుకోవాలని హెచ్ఎం దత్తి సత్యన్నారాయణ తెలిపారు. హాస్టల్‌లో విద్యార్థినులకు ఉచిత వసతి, దుస్తులు, భోజనం, చదువుకు అనుకూల వాతావరణం, ప్రత్యేక తరగతులు, పౌష్టికాహారం మరియు 24 గంటల సీసీ కెమెరా పర్యవేక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల బాలికలు చదువును మధ్యలో మానకుండా కొనసాగించేందుకు ఈ సదుపాయం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. బాలురకు కూడా 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలో ఉచిత వసతి ఉందని, అర్హులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అల్లువానివలస ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్, కృష్ణమూర్తి, పీటర్, విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పద్మనాభంలో విద్యార్థులతో వెట్టి చాకిరి



**పద్మనాభం, మార్చి 05, మేజర్‌న్యూస్:** పద్మనాభంలో ఉన్నటువంటి వెనకబడు తరగతుల బాలుర వసతి గృహం( బీసీ వెల్ఫేర్ హాస్టల్) లో సిబ్బంది విధులు నిర్వహించకుండా, విద్యార్థులతో మరుగుదొడ్లు, గదులు,పరిసరాల ను శుభ్రం చేయించడం వంటి దారుణాలు వెలుగులోనికి వచ్చాయి. విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు అందించాలనే ముఖ్య లక్ష్యంతో, విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తూ ప్రభుత్వం వసతి గృహాల నిర్వహణకు బడ్జెట్ లో కోట్ల రూపాయలు కేటాయిస్తున్నప్పటికీ విద్యార్థులకు మేలు జరగడం లేదని స్థానికులు వాపోతున్నారు. ప్రతీ నెల విద్యార్థులకు అందవలసిన కాస్మోటిక్స్ టాక్స్ కూడా సరిగా అందటం లేదని కొంతమంది తల్లిదండ్రులు వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు వెచ్చించవలసిన నిధులను కూడా దారిమల్లిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. విద్యార్థులతో మరుగుదొడ్లు పరిసరాలను, గదులను శుభ్రం చేయించడం అనేది ఇక్కడ హాస్టల్ లో ఉన్నటువంటి మరొక ముఖ్యమైన సమస్య అని తల్లిదండ్రులు బాధను వ్యక్తపరుస్తున్నారు. ఇటువంటి పనులకు సిబ్బందిని నియమించినప్పటికీ వాళ్లు గదులలో విశ్రాంతి తీసుకుని, విద్యార్థులతో వెట్టి చాకిరి చేయిస్తుండడం దారుణమైన విషయమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి సమస్యలపై ఎవరైనా విద్యార్థులు ప్రశ్నించినట్లయితే అలాంటి విద్యార్థులకు భోజనం పెట్టే విషయంలో, సౌకర్యాలు కల్పించే విషయంలో ఇబ్బంది కలుగ చేస్తారని మరి కొంతమంది చర్చించుకుంటున్నారు. అందువలన చాలామంది తల్లిదండ్రులు కానీ,విద్యార్థులు కానీ ఫిర్యాదు చేయడానికి వెనకడుగు వేస్తున్నట్లు తెలుస్తుంది. పోనీ తల్లిదండ్రులు ఎవరైనా ఇటువంటి సమస్యలపై హాస్టల్ వార్డెన్ ను అడుగుదామని హాస్టల్ కు వెళ్తే హాస్టల్ లో వార్డెన్ జాడ కూడా కనిపించదని, అక్కడ ఉన్న సిబ్బందిని వార్డెన్ ఎక్కడున్నారని ప్రశ్నిస్తే వార్డెన్ కు ఇక్కడికి వచ్చేంత సమయం ఉండదని, ఈ ఒక్క హాస్టలే కాకుండా మరొక రెండు హాస్టల్ కు ఆయనే ఇన్చార్జ్ వార్డెన్ గా ఉండడం చేత ఇక్కడ తక్కువ సమయం గడుపుతారని సిబ్బంది చెబుతున్నట్లు తల్లిదండ్రులు చెబుతున్నారు. హాస్టల్ లో ఉంటున్నటువంటి విద్యార్థులలో కొంతమంది ఎప్పుడు చూసినా రోడ్లపైనే తిరుగుతూ కనిపిస్తారని, కనీసం వాళ్లకు భయం చెప్పే దానికి కూడా వార్డెన్ అందుబాటులో లేకపోవడం బాధాకరమైన విషయం అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. కార్పొరేట్ పాఠశాలలో పిల్లలను చదివించే స్తోమత లేకపోవడంతో ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తూ ఇలా ప్రభుత్వ హాస్టల్ లో పిల్లలను విడిచిపెడుతున్నామని, మా పిల్లలకు బంగారు భవిష్యత్తు దొరుకుతుందని ఆశతో పిల్లలను హాస్టల్లో ఉంచి వాళ్లకు దూరంగా ఉంటూ చదివిస్తున్నామని, కానీ ఇక్కడ చూస్తే మా పిల్లలతో హాస్టల్ లో వెట్టి చాకిరీ చేయిస్తున్నారని తల్లిదండ్రులు వారి యొక్క బాధను వ్యక్తపరుస్తున్నారు. పిల్లల సౌకర్యార్థం హాస్టల్ లో ఉన్నటువంటి హీటర్లు కూడా పనిచేయటం లేదని, శీతాకాలంలో చల్లని నీళ్లతో స్నానం చేయలేక పిల్లలు ఇబ్బంది పడే పరిస్థితి నెలకొందని కొంతమంది తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇస్తున్న నిధులను హాస్టల్ లో ఉన్నటువంటి విద్యార్థుల అవసరాల నిమిత్తం ఉపయోగించకుండా, వాటిని దారి మళ్లించేస్తున్నారనే విమర్శలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. మరీ ముఖ్యంగా హాస్టల్ లో పనిచేస్తున్న కొంతమంది సిబ్బందికి కనీస విద్యార్హతలు కూడా లేనట్లు తెలుస్తుంది. ఇక్కడ అందరూ ఆశ్చర్యపడే విషయమేమిటంటే హాస్టల్ లో పనిచేస్తున్నటువంటి సిబ్బంది గానీ, వార్డెన్ గానీ సకాలంలో విధులకు హాజరవుతున్నారా లేదనే విషయంపై సంబంధిత ఉన్నతాధికారులు ఎవరూ కూడా పట్టించుకోకపోవడం గమనార్హం. సంబంధిత అధికారులు ఇలా నిర్లక్ష్య వహించడం వలన మా పిల్లల బంగారు భవిష్యత్తు పాడవుతుందని తల్లిదండ్రులు దుఃఖిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఇలా హాస్టల్ లో విద్యార్థులకు జరుగుతున్న అన్యాయంపై జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టాలని, విద్యార్థులతో వెట్టి చాకిరీ చేయిస్తున్న సిబ్బందిని, వార్డెన్ ను విధుల నుండి తొలగించాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# వార్డులలో పారిశుధ్యం మెరుగుపరచండి

## - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, మార్చి 5, మేజర్‌న్యూస్:** వార్డులలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి పారిశుధ్యం పనులను నిర్వహించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గాజువాక జోన్ 73, 72, 66 వార్డుల పరిధిలోని వంటిల్లు, కణితి రోడ్డు ప్రాంతాలు , అన్న క్యాంటీన్ తదితర ప్రాంతాలలో పర్యటించి పారిశుధ్యం, ఇంజనీరింగ్, రెవెన్యూ విభాగాలకు సంబంధించిన అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ 73వ వార్డు వంటిల్లు వద్ద పారిశుధ్యం పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కమర్షియల్ వాహనాల పనితీరును అడిగి తెలుసుకుని, క్లాప్ వాహనాలపై ప్రజల అవగాహన కొరకు జింగిల్ అనౌన్స్మెంట్ చేస్తున్నారా అని ఆరా తీశారు. ఆ మార్గంలో వెళ్తున్న క్లాప్ వాహనం ఎటువంటి అనౌన్స్మెంట్ చేయకపోవడంపై తగిన చర్యలు చేపట్టాలని సహాయక వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ ను కమిషనర్ ఆదేశించారు. ఫుట్ పాత్ లపై ఆక్రమణలు ఉన్నాయని, వాటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని, సెల్లార్ ఫ్లోర్లలో ఆక్రమణలను తొలగించాలని జోనల్ కమిషనర్ బి ఆర్ ఎస్ శేషాద్రి ను ఆదేశించారు. అన్న క్యాంటీన్ వద్ద పారిశుధ్య పనులు క్యాంటీన్ నిర్వహణ మొదలైనవి పరిశీలించి ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లలో నాణ్యతతో భోజనం అందించాలని అలాగే అన్న క్యాంటీన్ ను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. కణితి రోడ్డులో నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆ ప్రాంతంలోని పాన్ షాప్ ను పరిశీలించి డస్ట్ బిన్లో వ్యర్థాలు వేసేలా చూడాలని, ప్రతి దుకాణం ముందు డస్ట్ బిన్లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కాయగూర వ్యర్థాలు కాలువలో పడవేయడాన్ని గమనించి వాటి నియంత్రణా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# పోలీసుల సమక్షంలోనే నాపై దాడి..!

**- తనపై జరిగిన దాడిని లోకేష్ మానిటరింగ్ చేశారు**
**- నన్ను అక్రమంగా అరెస్టు చేశారు - చంద్రబాబు పతనం ప్రారంభమైంది - అధికారం ఎవరికి శాశ్వతం కాదు - మళ్లీ కాపుల ఓట్లతో అధికారంలోకి రావడం అసాధ్యం - చంద్రబాబుది కుట్ర రాజకీయం - ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గేది లేదు - మాజీ మంత్రి అంబటి రాంబాబు**

గాజువాక : మేజర్ న్యూస్ అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాలను కట్టడి చేయడానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. ఆయన విశాఖలో గాజువాక మాజీ ఎమ్మెల్యే ధర్మ శ్రీ ఇంట్లో మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పతనం ప్రారంభమైందని పేర్కొన్నారు. తనపై చేసిన దాడి, అక్రమ కేసు పెట్టి ,అరెస్టు చేసిన విధానం ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. ఇది ఒక కులం పై మరొక కులం చేసిన దాడిగా కాపులు గుర్తించారన్నారు. ప్రభుత్వం చేస్తున్న తప్పులను కప్పిపుచ్చుకునేందుకు డైవర్షన్ పాలిటిక్స్ ను చేస్తుందని ధ్వజమెత్తారు. ఇందులో భాగంగానే తన పై, తన ఇంటిపై చంద్రబాబు, లోకేష్ లు దాడి చేయించారని ఆరోపించారు. జైలుకు వెళ్లడానికి భయపడితే రాజకీయాలలో మనం కూడా సాగించలేమని, అందుకే అన్నిటికి సిద్ధపడ్డానని పేర్కొన్నారు. మళ్లీ వస్తానని రాజమండ్రి జైలు సిబ్బందికి చెప్పే వచ్చా అని తెలిపారు. తన మీద లోకేష్ నిన్ను కేసులు పెట్టిన సరే ధైర్యంగా ఎదుర్కొనడానికి తాను సిద్ధంగా ఉన్నానని వెల్లడించారు.తాను క్షమాపణ చెప్పిన తర్వాత కూడా 18 రోజులు జైలులో పెట్టారని తెలిపారు.కానీ పెట్రోల్ బాంబులతో తన ఇంటి ఇంటిపై దాడికి దిగిన వారికి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపారని ధ్వజమెత్తారు.స్వయంగా ముఖ్యమంత్రి ఆయన కుమారుడు తనపై జరిగిన దాడిని మానిటరింగ్ చేశారని చెప్పారు. విమర్శనాత్మకంగా మాట్లాడే కంఠమే తప్ప, నేరపూరిత ఆలోచన తన చరిత్రలో లేదన్నారు. కాపులను బీసీలలో చేర్చమని అడిగినందుకు ముద్రగడపే చంద్రబాబునాయుడు కక్ష కట్టారని తెలిపారు. చంద్రబాబు హామీ అమలు చేయనందుకు ఉద్యమం చేస్తే ముద్రగడ కుటుంబాన్ని చంద్రబాబునాయుడు తీవ్రంగా ఇబ్బంది పెట్టారని, చివరికి చంపేందుకు కూడా ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఆనాడు పోలీసుల సహాయంతోనే రంగా హత్య జరిగిందన్నారు. నేడు అదే పోలీసుల సహకారంతో కలిపే దాడి జరిగిందని, ఆనాడు రంగాన్ని హత్య చేశారని నేడు తనను చంపలేదని అంతే తేడా అని అన్నారు. మళ్లీ పవన్ కళ్యాణ్ ద్వారా కాపుల ఓట్లు సాధించి అధికారంలోకి వస్తారన్నది చంద్రబాబు బ్రమ అని తెలిపారు. లోకేష్ రెడ్ బుక్ ను తాను అసలు ఖాతరు చేయనని చెప్పారు. మళ్లీ చంద్రబాబు అధికారంలోకి వస్తాననే భ్రమలో ఉన్నారని అన్నారు. అది జరిగే పని కాదని చెప్పారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని, ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిలదీస్తే అడిగిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ప్రజలకు ఎటువంటి మంచి జరగలేదని అన్నారు. ప్రభుత్వ భూములను అభివృద్ధి పేరిట వ్యాపారులకు అప్పనంగా అప్పగిస్తున్నారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి కంటే అక్రమ ఆస్తులు కూడగట్టుకున్న వారు ఎక్కువైపోయారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలో రెడ్డు బుక్ రాజ్యాంగం నడుస్తుందన్నారు. పాలన మీద దృష్టి పెట్టకుండా, రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి నాయకులను, కార్యకర్తలను ప్రభుత్వం టార్గెట్ చేసింది అన్నారు. ప్రభుత్వం పాలన గాలికి వదిలేసింది అన్నారు. దోచుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి సమర్థవంతమైన నాయకుడని, ఆయనతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తుందని, జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపడతారని జోష్యం చెప్పారు. రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వ తీరుపై వ్యతిరేకంగా ఉన్నారన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని తమ ఓటు ద్వారా ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్ లు చేస్తున్న రాజకీయాలు అందరూ గమనిస్తున్నారని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రతిదీ రాజకీయం చేస్తుందని ఆరోపించారు. చేస్తున్న తప్పులను తప్పిపుచ్చుకునేందుకు ఇతరులపై నిందలు వేస్తూ పబ్బం గడుపుకుంటుందని ధ్వజమెత్తారు. ఇక ముందు ముందు కూటమి ప్రభుత్వానికి తాము ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడతామన్నారు. ప్రజల తరఫున తమ పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. తనపై ఎన్ని కేసులు పెట్టిన, అక్రమ అరెస్టులు చేసిన, ఎట్టి పరిస్థితిలో తాను వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యే ధర్మశ్రీ పాల్గొన్నారు.

# మహిళా సాధికారతపై విద్యార్థినులకు అవగాహన

## - మహిళా దినోత్సవ వారోత్సవాల్లో విశాఖ పోలీసుల కార్యక్రమాలు



**డాబాగార్డెన్స్, మార్చి 5, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించే లక్ష్యంతో విశాఖ నగర పోలీసులు మహిళా సాధికారతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని పాఠశాలలు, కళాశాలల్లో ఈ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా బాలికలకు సమాజంలో మహిళల హక్కులు, భద్రత, సమానత్వం, ఆత్మవిశ్వాసం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. చదువు, ధైర్యం, ఆత్మనమ్మకం ద్వారా మహిళలు జీవితంలో ముందుకు సాగాలని అధికారులు సూచించారు. బాలికల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి, సమాజంలో ధైర్యంగా నిలబడేలా చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పోలీసులు తెలిపారు.

# కోడి రామ్మూర్తి స్టేడియం అభివృద్ధి నిధులు మంజూరు

- జిల్లా క్రీడాకారులకు శుభవార్త.
- ఎట్టకేలకు ఫలించిన ఎమ్మెల్యే గొండు శంకర్ కష్టం
- ఊపందుకోనున్న కోడి రామ్మూర్తి స్టేడియం పనులు



**శ్రీకాకుళం మార్చి 5 మేజర్ న్యూస్ :**శ్రీకాకుళం జిల్లా క్రీడాకారులకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ప్రముఖ కోడి రామ్మూర్తి స్టేడియం అభివృద్ధి పనులు త్వరలోనే ఊపందుకోనున్నాయి. ఈ స్టేడియం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే గొండు శంకర్ చేసిన నిరంతర కృషి ఫలితంగా పనులు ప్రారంభ దశకు చేరుకోవడం జిల్లాలోని క్రీడాకారులు, క్రీడాభిమానుల్లో ఆనందాన్ని కలిగించింది.కొన్ని సంవత్సరాలుగా కోడి రామ్మూర్తి స్టేడియం అభివృద్ధి పనులు నిలిచిపోయి ఉండడంతో జిల్లా క్రీడాకారులు సరైన మౌలిక వసతుల కోసం ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా అథ్లెటిక్స్, క్రికెట్, ఫుట్‌బాల్, వాలీబాల్ వంటి క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న యువతకు మెరుగైన శిక్షణ సదుపాయాలు అవసరమని క్రీడా వర్గాలు పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాయి.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే గొండు శంకర్ సంబంధిత అధికారులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి, స్టేడియం అభివృద్ధి కోసం అవసరమైన నిధుల మంజూరు విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. స్టేడియం పనులు త్వరగా ప్రారంభం కావాలని నిరంతరం ప్రయత్నాలు చేసిన ఆయన కృషి ఇప్పుడు ఫలించినట్లు తెలుస్తోంది.స్టేడియం అభివృద్ధి పనులలో భాగంగా అథ్లెటిక్స్ ట్రాక్ పునరుద్ధరణ, ప్రేక్షకుల కోసం గ్యాలరీల మెరుగుదల, క్రీడాకారుల కోసం మార్పిడి గదులు, శిక్షణ సదుపాయాలు వంటి పలు మౌలిక వసతులను అభివృద్ధి చేయనున్నట్లు అధికారులు తెలిపారు. పనులు పూర్తయిన తరువాత జిల్లా క్రీడాకారులకు మెరుగైన సదుపాయాలు లభించి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు సన్నద్ధం కావడానికి ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. జిల్లా క్రీడాకారులు కూడా స్టేడియం అభివృద్ధి పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సరైన శిక్షణా వసతులు లభిస్తే జిల్లాలోని యువ క్రీడాకారులు జాతీయ స్థాయిలో కూడా తమ ప్రతిభను చాటగలరని వారు అభిప్రాయపడుతున్నారు.క్రీడా అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్ కృషితో కోడి రామ్మూర్తి స్టేడియం అభివృద్ధి పనులు వేగవంతం కావడం జిల్లాలో క్రీడలకు కొత్త ఊపు తీసుకువస్తుందని క్రీడాభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజా సమస్యలకు పాతర..రెడ్ బుక్ రాజ్యాంగంతో జాతర!

- ప్రజారోగ్యానికి తూట్లు - సూపర్ సిక్స్ హామీలు హాష్ కాకి.
- తిరుమల లడ్డూ కల్తీ జరిగిందంటూ.. దుష్ప్రచారంతో డైవర్షన్ పాలిటిక్స్.
- రెండేళ్ల పాలన లోనే చంద్రబాబు పై తీవ్ర ప్రజా వ్యతిరేకత.
- ఇదేనే కూటమి ప్రభుత్వ పాలన !
- వైయస్సార్సీపి మందస మండల యువజన అధ్యక్షుడు సేనాపతి కిషోర్.



**పలాస, మార్చి 5, మేజర్ న్యూస్:**ప్రజా రంజక పరిపాలన అందివ్వవలసిన చంద్రబాబు సర్కార్ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతుందని వైయస్సార్సీపి మందస మండల యువజన అధ్యక్షుడు సేనాపతి కిషోర్ ధ్వజ మెత్తారు.గురువారం ఆయన మందస లో మీడియాతో మాట్లాడుతూ, ప్రాణాధారమైన, త్రాగడానికి మంచినీరు కలుషితమవు తున్నాయని,ఆరోగ్యాన్నిచ్చే పాలు కల్తీ కావడంతో చిన్నారులు ప్రాణాలు కోల్పోయే దుస్థితి,మరికొందరు డయేరియాతో అకాల మృత్యువాత పడుతున్న దుస్థితి నెలకొందని తూర్పార బట్టారు.రాష్ట్రంలో టిడిపి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజారోగ్య వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిందని సేనాపతి కిషోర్ విమర్శించారు.ఎవరైనా బతకడానికి పాలు,నీళ్లు తాగుతారని,కానీ మన రాష్ట్రంలో ఆ రెండు ప్రాణాంతకంగా మారుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కు మంటుంటే,వారికి ధైర్యం చెప్పవలసిన ప్రజా ప్రతినిధులు ఆటవిడుపు కార్యక్రమాల్లో ఆనందిస్తున్నారని,అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వల్ల అనేకమంది డయేరియా వ్యాధితో మృత్యువాత పడటం ఆందోళన కలిగిస్తున్న అంశమన్నారు.కేవలం శ్రీకాకుళంలో కలుషిత నీటి కారణంగా ఐదుగురు ప్రాణాలు కోల్పోయి,దాదాపు 200 మంది ఆసుపత్రి పాలయ్యారని,అలాగే రాజమండ్రిలో కల్తీ పాలు తాగి ఏడుగురు మరణించారని,మరికొందరు పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ఆయన గుర్తు చేశారు.ప్రాణాలు నిలపవలసిన నీరు,పోషణ ఇవ్వవలసిన పాలు మరణానికి కారణం అవడం ప్రభుత్వ నిర్లక్ష్య పాలన కు నిదర్శనం అన్నారు.అంతకుముందు విజయనగరం జిల్లా గుర్ల మండలంలో డయేరియా ప్రబలి 11 మంది మృత్యువాత పడిన,కూటమి ప్రభుత్వంలో చలనం లేకపోవడం ప్రజల ప్రాణాలంటే ప్రభుత్వానికి లెక్క లేదనిపిస్తుందని ఆయన మండిపడ్డారు. మరి ప్రభుత్వ గిరిజన వసతి గృహాలు, విద్యాసంస్థల్లో ఫుడ్ పాయిజన్,కలుషిత నీరు,అపరిశుభ్రత కారణంగా దాదాపు 25 ఘటనలు చోటుచేసుకున్నాయని కిషోర్ గుర్తు చేశారు.మరోపక్క సామాన్య,మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తూ,నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్న గాని,వాటిని నియంత్రించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని,ఇలా అన్ని రంగాల్లో కూటమి సర్కార్ పరిపాలనపై పట్టు కోల్పోవడం పై ప్రజలు ఆందోళన చెందుతున్నన్నారు.ప్రజా సమస్యలపై దృష్టి సారించి వలసిన కూటమి సర్కార్ పరిపాలనను గాలికి వదిలేసి,ప్రజా సమస్యల పరిష్కారానికి పాతర వేసిందన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల తరపున ప్రతిపక్షంగా వైఎస్ఆర్సిపి ప్రశ్నిస్తుంటే,అది ఓర్వలేని కూటమి సర్కార్ పెద్దలు ఒక పథకం ప్రకారం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేయడంతో, మరింతగా ప్రజా వ్యతిరేకత కూటమి ప్రభుత్వం మూట కట్టుకుంటుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల్లో అధికారం రావడం కోసం సూపర్ సిక్స్ హామీలతో పాటు మరో 146 హామీలు గుప్పించి,అధికారంలోకి కూటమి ప్రభుత్వం వచ్చాక,ఈ హామీలన్నిటికీ పాతర వేసిందని ఆయన ఆరోపించారు.ఆడబిడ్డ నిధి,నిరుద్యోగ భృతి మాట ఎక్కడా కూడా బడ్జెట్లో ప్రస్తావన లేదన్నారు.చివరికి రైతుకు ఇవ్వవలసిన అన్నదాత సుఖీభవ పథకం లో కోత విధించి,కొన్ని కొర్రీలు చూపి,అనేకమంది అన్నదాతలకు కూటమి ప్రభుత్వం మొండి చెయ్యి చూపిందని విమర్శించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చమని ప్రతిపక్షం ప్రశ్నిస్తుంటే,నేరుగా సమాధానం చెప్పలేని కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ కు తెరలేపి,తిరుమల లడ్డూ లో కల్తీ జరిగిందంటూ,గత ప్రభుత్వంపై దుష్ప్రచారానికి తెర తీస్తూ,కూటమి సర్కార్ కాలక్షేపం చేస్తూ,ప్రజా సమస్యలను విస్మరించిందని ఆయన విమర్శించారు.ఇప్పటికైనా కూటమి సర్కార్ కళ్ళు తెరచి,ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంతోపాటు,ప్రజారోగ్యాన్ని పరిరక్షించేందుకు తగు చర్యలు చేపట్టాలని సేనాపతి కిషోర్ డిమాండ్ చేశారు.




# మండలి చైర్మన్‌పై మంత్రి వ్యాఖ్యలు గర్హనీయం:ధర్మాన కృష్ణదాస్



నరసన్నపేట మార్చి 5 మేజర్ న్యూస్ : రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న శాసనమండలి చైర్మన్‌ను కులమతాల పేరుతో దూషించడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని మాజీ ఉప ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, శ్రీకాకుళం జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. మంత్రి అచ్చెన్నాయుడు వ్యవహరించిన తీరు అత్యంత హేయమని మండిపడ్డారు. సభను హుందాగా నడపాల్సిన బాధ్యత ఉన్న ప్రభుత్వం, అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని కృష్ణదాస్ విమర్శించారు. "ఒక గౌరవప్రదమైన స్థానంలో ఉన్న వ్యక్తికి మతాన్ని ఆపాదించి, ఆయన తానూ క్రిస్టియన్‌ను కాదని చెప్పుకోవాల్సిన దుస్థితి కల్పించడం సిగ్గుచేటు. ఇది కేవలం చైర్మన్ వ్యక్తిగత గౌరవానికే కాదు, మొత్తం సభా మర్యాదకే భంగకరం" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హెరిటేజ్ అవినీతి అంశాలు, కల్తీ నెయ్యి సరఫరా వంటి కీలక విషయాల్లో తెలుగుదేశం పార్టీ బండారం బయటపడుతుందనే భయంతోనే అచ్చెన్నాయుడు ఇలాంటి చిల్లర రాజకీయాలకు తెరలేపారని విమర్శించారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే కులమతాల ప్రస్తావన తెస్తున్నారని దుయ్యబట్టారు.

# కార్గిల్ విక్టరీ పార్క్ పనులు సత్వరమే పూర్తి చేయాలి




**శ్రీకాకుళం,మార్చి,5 మేజర్ న్యూస్ :** కార్గిల్ విక్టరీ పార్క్ పనులు చిన్న చిన్న మార్పులు చేసి సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ చెప్పారు. కార్గిల్ విక్టరీ పార్క్ లో చేపడుతున్న పనులను గురువారం ఆయన పరిశీలించారు. పార్క్ లో నిర్మితమవుతున్న రెండు బ్యాడ్మింటన్ కోర్టులు, పికెల్ బాల్ కోర్ట్, బాక్స్ క్రికెట్ కోర్టులు ఇప్పటికే దాదాపుగా పూర్తి అయినప్పటికీ చిన్న చిన్న మార్పులలను సూచించారు. యోగా ప్లాట్ ఫారం (ఓపెన్ ఎయిర్ థియేటర్)ముందు భాగంలో స్క్రీన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పార్క్ లో ఏర్పాటు చేసిన టాయిలెట్ కంటైనర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా సెవెన్ హిల్స్ అసోషియేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ వాకింగ్ ట్రాక్ ప్రక్కలో ఏర్పాటు చేయాల్సిన మొక్కలు, తదితర మార్పులు పై కలెక్టర్ కు వివరించారు. ఓపెన్ ఎయిర్ థియేటర్ కు వెనుక భాగంలో కార్గిల్ యుద్ధం ప్రారంభం నుండి విజయం సాధించిన వరకు వివరించే చిత్రాలు ఆకట్టుకున్నట్లు చెప్పారు. పార్క్ లో చేసిన ప్రతీ ఒక్క పనిని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పార్క్ పనులు సత్వరమే పూర్తి చేసి అందించాలని ఆదేశించారు. సుడా ఈఈ సుగుణాకరరావు, సెవెన్ హిల్స్ అసోషియేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణ, హౌసింగ్ బోర్డు కాలనీ అసోషియేషన్ సభ్యులు రామకృష్ణ, కవిత, తదితరులు పాల్గొన్నారు.




## పాలకొండ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి



**పాలకొండ (మేజర్ న్యూస్) :** పాలకొండ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి సందర్శించి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీ లలో భాగంగా పోలీసు స్టేషను ఆవరణాన్ని, స్టేషన్ లోని లాకప్,కంప్యూటర్ గది,రైటర్ రూం, రిసెప్షన్ కౌంటర్ లను పరిశీలించారు. అనంతరం నమోదైన ప్రతీ కేసు వివరాలు జబుచీా లో నమోదు చెయ్యాలని సూచిస్తూ, నమోదు చేసిన కేసు వివరాలు గురించి ఎస్సై గారిని అడిగి తెలుసుకున్నారు. పోలీసు స్టేషనుల్లో నమోదవుతున్న కేసుల దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు సి.సి.టి.ఎన్.ఎస్.(క్రైం అండ్ క్రిమినల్ ట్రాకింగు నెట్వర్కు అండ్ సిస్టం)లో నిక్షిప్తం చేయాలన్నారు.

# రేషన్ పంపిణీలో పారదర్శకత ఉండాలి

– జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి – విలేజ్ రెవెన్యూ క్లినిక్ ద్వారా సమస్యలకు తక్షణ పరిష్కారం

– పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన..జెసి యశ్వంత్ కుమార్ రెడ్డి – తహసిల్దార్ పిబాల, సిఎస్‌డిటి మారుతీ రావు





**గరుగుబిల్లి, మార్చి 5, మేజర్ న్యూస్ :** కార్డుదారులకు పంపిణీ చేసే రేషన్ లో పారదర్శకతను పాటించా లని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా మండల పరిధిలోని శివ్వాం మరియు గొట్టి వలస గ్రామాల్లో గల ప్రభుత్వ చౌక ధరల దుకాణాలను జాయింట్ కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.అదే విధంగా కొత్తూరు గ్రామంలో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు.గొట్టివలస గ్రామంలో విలేజ్ రెవెన్యూ క్లినిక్ ను జాయింట్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి ఆకస్మి కంగా తనిఖీ చేశారు.ఈసందర్భం గా దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లు, సరుకుల నిల్వలు మరియు బయోమెట్రిక్ విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.కార్డుదారులకు పంపిణీ చేస్తున్న బియ్యం మరియు ఇతర నిత్యావసర వస్తువుల నాణ్య తను జె.సి.స్వయంగా పరిశీలించా రు.నాణ్యతలో ఎటువంటి రాజీ పడకూడదని డీలర్లను ఆదేశించా రు.ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ సరుకులు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సక్రమంగా అందాలని, సరుకులు పక్కదారి పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తూకంలో తేడాలు లేకుండా చూడా లని అధికారులను ఆదేశించారు. అదే విధంగా రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, భూసమ స్యల పరిష్కారంలో భాగంగా అర్హు లైన ప్రతి రైతుకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.కొత్తూరు గ్రామంలో నిర్వహించిన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు.రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన ద్వారా భూ యజమానులకు పూర్తి హక్కులు కల్పిస్తున్నామని తెలి పారు.రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా, క్షేత్ర స్థాయిలోనే పాస్‌పుస్తకాలు పంపిణీ చేయడం సంతోషదాయకమన్నారు. పాస్‌పుస్తకాల్లో ఏవైనా సాంకేతిక లోపాలు ఉంటే వెంటనే సంబంధిత తహశీల్దార్ దృష్టికి తీసుకువచ్చి సరిచేసుకోవాలని రైతులకు సూచిం చారు.గ్రామానికి చెందిన పలువురు రైతులకు స్వయంగా పాస్‌పుస్త కాలను పంపిణీ చేశారు.విలేజ్ రెవెన్యూ క్లినిక్ ద్వారా ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం లభించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి సూచిం చారు.మండలంలోని గొట్టివలస గ్రామ సచివాలయంలో నిర్వహిం చిన విలేజ్ రెవెన్యూ క్లినిక్‌ను జేసీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన రెవెన్యూ రికార్డులను పరిశీలించి, క్లినిక్ పని తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన స్థానిక ప్రజల నుండి అర్జీలను స్వయంగా స్వీకరించారు.ప్రధానం గా భూ సమస్యలు, రేషన్ కార్డులు, ఇతర రెవెన్యూ అంశాలపై వచ్చిన ఫిర్యాదులపై ఆయన సానుకూలం గా స్పందించారు.అనంతరం అధికా రులతో మాట్లాడుతూ క్లినిక్‌కు వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, గడువులోగా పరిష్క రించాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు. క్లినిక్ ద్వారా క్షేత్రస్థాయిలోనే రెవెన్యూ సేవలు అందాలని, సామాన్య ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు.సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ పాము బాల, మండల పౌర సరఫ రాల శాఖ డిప్యూటీ తహసిల్దార్ మారుతీరావు, గ్రామ రెవెన్యూ అధికారి రాఘవరావు,సచివాలయ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉండవల్లిలో మంత్రి నారా లోకేష్ ఆత్మీయ విందు



**గరుగుబిల్లి, మార్చి 5, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఐటి మరియు విద్యా శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో నిర్వహించిన ఆత్మీయ విందులో కురుపాం నియో జకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విశాఖ, అరకు పార్లమెంట్ నియోజ కవర్గాలకు చెందిన ప్రజాప్రతినిధులు తమ కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ ఆత్మీయ కలయి కలో ప్రభుత్వ విప్ మరియు కురు పాం నియోజకవర్గం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి తన కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. కూటమి పార్టీల మధ్య సుహృద్భావాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో నిర్వహించిన ఆత్మీయ విందులో మంత్రివర్యులు నారా లోకేష్ ప్రతి ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించారు.కుటుంబ సభ్యులతో సుదీర్ఘంగా ముచ్చటిస్తూ వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ఏ అవసరం వచ్చినా తాను ఎల్లప్పుడూ అండగా ఉంటా నని మంత్రివర్యులు నారా లోకేష్ హామీ ఇచ్చారు.ప్రజాప్రతి నిధులు, వారి కుటుంబాలతో స్నేహపూర్వక వాతావరణంలో సాగిన ఈసమావేశం పరస్పర విశ్వా సాన్ని మరింత బలపరిచింది. ఇంట్లో శుభకార్యం నిర్వహించినప్పుడు పాటించే సంప్రదాయాన్ని కొనసాగి స్తూ ఆడపడుచులకు మంగళగిరి పట్టుచీరలు అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ ఆత్మీయ విందు కార్యక్రమం కూటమి ప్రభు త్వ ఐక్యతకు ప్రతీకగా నిలిచిందని కురుపాం నియోజకవర్గ శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పేర్కొన్నారు.

## ఇంటి పన్నుల వసూళ్లపై పంచాయతీ అభివృద్ధి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి



**సీతానగరం మార్చి 5 మేజర్ న్యూస్ :** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇంటి పన్నుల వస్తువులపై ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు ఎంపిడిఓ ఎం ఎల్ ఎన్ ప్రసాద్,డిప్యూటీ ఎంపీడీవో కుమార్ వర్మ, శివప్రసాద్ లుతెలిపారు. గురువారంనాడు నిడగల్లు, బూర్జ,పెదభోగిల మేజర్ పంచాయతీలోగల గ్రామాలను కూడా సందర్శించి పంచాయతీ కార్యదర్శులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఇంటి పన్నులు చెల్లించాలని కోరినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలమేరకు లక్ష్యాలు చేరుకోవడానికి రాత్రనక పగలనక పంచాయతీ సిబ్బంది ఇంటి పన్నులు వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలని తెలిపారు. అందరూ సహకరించి లక్ష్యాలను నెరవేర్చాలని తెలిపారు. ప్రభుత్వం దీనిపై సీరియస్‌గా ఉందన్నారు.వారితోపాటు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో మంచినీటి బోరుబావులు మెరుగుకు చర్యలు

– మండల ఆర్ డబ్ల్యూ ఎస్ఏఈ గోపి గౌరీశంకర్రావు

– ప్రస్తుత వేసవికాలంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు



**గరుగుబిల్లి , మార్చి 5, మేజర్ న్యూస్ :** ప్రస్తుత వేసవి కాలంలో గ్రామ పంచాయతీల్లో త్రాగునీటి ఎద్దడి నివారణకు సంబంధించి క్రాష్ ప్రోగ్రాంలో భాగంగా మంచినీటి బోరు బావులను మెరుగు పరచడం జరుగుతుందని మండల ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీ శంకర్రావు అన్నారు. మండల పరిధిలోని నాగూరు గ్రామంలో నిర్వహించిన క్రాష్ ప్రోగ్రాంలో భాగముగా బోరు బావులు మరమ్మత్తులు పనులను గురువారం మండల ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీశంకర్రావు పరిశీలించారు. ప్రస్తుత వేసవి కాలంలో మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో త్రాగు నీటి ఎద్దడి నివారణకు సంబంధించి అవసరమైన మెటీరియల్ కొను గోలు చేసి బోరు బావులను మెరుగు పరిచేందుకు క్రాష్ ప్రోగ్రాంను నిర్వ హించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి అవసరమైన సామాగ్రిని మండల పరిషత్తుకు మంజూరైన నిధులతో కొనుగోలు చేయడం జరిగిందని మండల ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ గోపి గౌరీశంక ర్రావు పేర్కొన్నారు.మండల పరిధి లోని ఆయా గ్రామ పంచాయతీలలో క్రాష్ ప్రోగ్రాం నిర్వహణకు సంబం ధించి ముందుగా నిర్ణయించిన తేదీలలో ప్రస్తుతం మంచినీటి బోరుబావులను బోర్ మెకానిక్‌లు మరమ్మత్తులు చేపట్టడం జరుగు తుందన్నారు.

## బాలికల ఉచిత హాస్టల్ వసతి కోసం ఎన్రోల్మెంట్ డ్రైవ్



**బాడంగి, మార్చి 5, మేజర్ న్యూస్ :** మండలంలోని బాలికల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న ఉచిత హాస్టల్ వసతి సదుపాయాలపై అవగాహన కల్పిస్తూ ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ప్రత్యేక ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావు, పీడీ రత్నాకర్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని అల్లు వాని వలస తెర్లాం మండలంలోని కూనాయి వలస తదితర వివిధ గ్రామాల్లో చదువుతున్న బాలికలు, వారి తల్లిదండ్రులకు హాస్టల్ సదుపాయాల గురించి వివరించారు. విజయనగరం జిల్లాలో 9వ, 10వ తరగతులు మరియు ఇంటర్ చదువుతున్న బాలికలు పీఎంఎస్ఆర్ఐ జడ్పీ పాఠశాల ఆవరణలో ఉన్న ఉచిత హాస్టల్ వసతిని వినియోగించుకోవాలని హెచ్ఎం దత్తి సత్యన్నారాయణ తెలిపారు. హాస్టల్లో విద్యార్థినులకు ఉచిత వసతి, దుస్తులు, భోజనం, చదువుకు అనుకూల వాతావరణం, ప్రత్యేక తరగతులు, పౌష్టికాహారం మరియు 24 గంటల సీసీ కెమెరా పర్యవేక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల బాలికలు చదువును మధ్యలో మానకుండా కొనసాగించేందుకు ఈ సదుపాయం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. బాలురకు కూడా 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలో ఉచిత వసతి ఉందని, అర్హులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అల్లువానివలస ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్, కృష్ణమూర్తి, పీటర్, విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భీమవరంకు రెగ్యులర్ సర్వేయర్ నియమించాలి

బాడంగి, మార్చి 5 (మేజర్ న్యూస్) : భీమవరం పంచాయతీలో రెగ్యులర్ సర్వేయర్ లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం కోటిపల్లి సర్వేయర్ పాపినాయుడు ఇన్‌చార్జిగా భీమవరం, గజరాయనవలస గ్రామాల బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఐదు గ్రామాల బాధ్యతలతో పని ఒత్తిడి పెరగడంతో భీమవరం రైతులకు పూర్తిస్థాయిలో సేవలు అందడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రీ-సర్వేలో జరిగిన పొరపాట్ల కారణంగా భూముల సర్వే నంబర్లలో గందరగోళం నెలకొని, భూముల జాయింట్ ఖాతాలు, మ్యూటేషన్ ప్రక్రియలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఫోన్ కాల్స్‌కూ స్పందించకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తోందని వారు విమర్శిస్తున్నారు. ఈ విషయంపై సర్వేయర్‌ను ప్రశ్నించగా, ఐదు గ్రామాల బాధ్యతల వల్ల ఆలస్యం జరుగుతోందని వివరణ ఇచ్చారు. భీమవరం పంచాయతీకి ప్రత్యేక సర్వేయర్‌ను నియమించి రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రైతులు, ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

## మొయిదలో వైభవంగా రామాలయం ప్రారంభోత్సవం



**నెల్లిమర్ల, మార్చి 5, మేజర్ న్యూస్ :** మండలంలోని మొయిదలో సీతారామ లక్ష్మణ సమేత రామాలయం ప్రారంభోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్, వైసిపి జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో, ఐశ్వర్యంతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు కె.వి.వి. సూర్యనారాయణ రాజు, జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు, ఎంపీపీ అంబళ్ల సుధారాణి, శ్రీరాములనాయుడు దంపతులు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారి వైకుంఠం, గ్రామ పెద్దలు అట్టాడ కృష్ణ, యడ్ల ధర్మ, వైసిపి కార్మిక విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి దవళలక్ష్మణరావు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం

**– ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణకుమారి వెల్లడి – శివ్వాంలో బాల్య వివాహం నిలుపుదల చేసిన ఐసిడిఎస్ అధికారులు**

**– బాల్యవివాహాల నిరోధక చట్టం గురించి అవగాహన కల్పించిన అధికారులు**



**గరుగుబిల్లి, మార్చి 5, మేజర్ న్యూస్ :** బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని...అదే విధము గా బాల్య వివాహం చట్టం ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయి లకు వివాహాలు చేయడం చట్ట రీత్యా నేరమని కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణ కుమారి వెల్లడించారు. మండల పరిధిలోని శివ్వాం గ్రామంలో 17 సంవత్సరాల వయస్సు అమ్మాయికి బాల్య వివాహం చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు గురువారం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణకుమారి, సూపర్వైజర్ రౌతు లక్ష్మి,జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి పి శ్రీధర్, కౌన్సిలర్ హరి కృష్ణ తదితరులు గ్రామాన్ని సంద ర్శించి నిలుపుదల చేశారు. అదే విధంగా గ్రామ సచివాలయంలో తల్లిదండ్రులకు మరియు గ్రామ పెద్దలకు బాల్య వివాహాల నిరోధక చట్టం గురించి అవగాహన కల్పిం చారు. బాల్య వివాహ చట్టం ప్రకారం 18 సంవత్సరాలలోపు అమ్మాయికి వివాహం చేస్తే రెండు సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని అధికారులు తెలియజేశారు. ఏగ్రామంలోనైనా బాల్యవివాహాలు చేసినట్లయితే అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు, అధికారులు పాల్గొ న్నారు.

## అక్షరాంధ్ర, ఉల్లాస్ ఫ్రీ ఫైనల్ పరీక్షలకు 3247 అభ్యాసకులు హాజరు

**– ఎంపీడీవో జి.పైడితల్లి,వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు – ఈనెల15న అభ్యాసకులకు అర్హత పరీక్ష..ఎంపీడీవో జి.పైడితల్లి**



**గరుగుబిల్లి,మార్చి 5,మేజర్ న్యూస్ :** సంపూర్ణ అక్షరాస్యత లక్ష్యంగా అందరికీ విద్య వయోజన విద్యలో భాగముగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెలుగు ఆధ్వర్యంలో ఉల్లాస్,అక్ష రాంధ్ర కార్యక్రమశీలో భాగముగా బుధవారం నిర్వహించిన ఫ్రీ ఫైనల్ పరీక్షలకు 3247 మంది అభ్యాస కులు హాజరయ్యారని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు. ఈమేరకు గురువారం మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడుతో కలిసి స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండల పరిధిలోని ఆయా గ్రామా లలో 3912 మంది అభ్యాసకులకు ఫ్రీ ఫైనల్ పరీక్షలకు హాజరు కావాల్సి ఉన్నప్పటికీ 3247 మంది అభ్యాస కులు హాజరు కావడం జరిగిందన్నారు. అదే విధంగా ఈనెల 15వ తేదీన అభ్యాసకులకు నిర్వహించనున్న అర్హత పరీక్షకు అభ్యాసకులందరూ విధిగా హాజరయ్యేలా చర్యలు చేపట్టాల్సి ఉందని వెలుగు అధికారు లకు సూచించారు. మహిళా సంఘా ల సభ్యులతో పాటు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తున్న వేతనదారుల్లో వున్న నిరక్షరాస్యు లను అక్షరాస్యులుగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం అక్షరాంధ్ర మరి యు ఉల్లాస్ కార్యక్రమమును వయోజన విద్యా శాఖ మరియు రాష్ట్ర ప్రాథమిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో కార్యక్రమము ను విజయవంతం నిర్వహించడం జరుగు తున్నారు. మహిళా సంఘాల సభ్యులందరికీ చదవడం రాయడం, నేర్పించాలన్నదే అక్ష రాంధ్ర, ఉల్లాస్ కార్యక్రమం యొక్క ఉద్దేశమని ఎంపీడీవో పైడితల్లి తెలిపారు. మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు మాట్లా డుతూ అక్షరాంధ్ర ఉల్లాస్ కార్యక్ర మంలో భాగంగా ఫ్రీ ఫైనల్ పరీక్షలను నిర్వహించామని తెలిపారు.

## ఖాదర్ వలి మహాత్మ దర్బార్‌లో 15వ రోజు రంజాన్ ఇఫ్తార్ విందు



**విజయనగరం టౌన్, మార్చి 5, మేజర్ న్యూస్ :** పట్టణంలోని బాబామెట్ట హుజూర్ హజరత్ సయ్యద్ ఖాదర్ వలి మహాత్మ దర్బార్ లో గురువారం సాయంత్రం 15వ రోజు ఇఫ్తార్ విందు ఘనంగా జరిగింది. సూఫీ అభిషిక్తులు, ఖాదర్ వలి దర్గా దర్బార్ షరీఫ్ ముతవల్లి డాక్టర్ ముహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ(ఖలీల్ బాబు) నేతృత్వంలో వారి తనయుడు ఎం.డి అహమ్మద్ బాబు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక శోభాయితంగా ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమం జరిగింది. పవిత్ర రంజాన్ మాస ఉపవాస దినాలు మొదలైన తొలి రోజు నుంచి ఖాదర్ బాబా దర్బార్ లో జరుగుతున్న ఈ ఇఫ్తార్ విందుకి ఉపవాస దీక్షలను ఆచరిస్తున్న ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. వారికి ఇఫ్తార్ విందుతో పాటు స్థానిక ప్రజలకి కూడా అన్న సమారాధన నిర్వహిస్తున్నారు. దీంతో ఖాదర్ బాబా దర్బార్ కి ప్రతీ రోజూ అధిక సంఖ్యలో వస్తున్న భక్తులతో దర్బార్‌లో ఆధ్యాత్మికత శోభ, సామాజిక సమైక్యత పరిఢవిల్లుతోంది.

## శక్తి యాప్ ప్రయోజనాలు వివరించిన ఎస్సై లోకేష్ కుమార్



**మెరకముడిదాం మార్చి 5 మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా గురువారం బుధ రాయవలస ఎస్ఐ జె. లోకేష్ కుమార్ విద్యార్థులకు పలు విషయాలు పై అవగాహన కల్పించారు. గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను విజిట్ చేసి విద్యార్థినిలతో ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ మహిళల రక్షణకై చేపడుతున్న కార్యక్రమాలను ముఖ్యంగా శక్తి యాప్ వల్ల కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థినులకు తెలియజేసారు. అనంతరం గుడ్ టచ్ బ్యాడ్ టచ్ మరియు ఫోక్సో కేసులు వంటి విషయాలపై అవగాహన కల్పించారు. అనంతరం సైబర్ ఫ్రాడ్స్ మరియు మొదలగు విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది. మహిళలు అన్ని రంగాల్లో ప్రాధాన్యత వహించి ఆర్థికంగా సామాజికంగా ఎటువంటి అసమానతలు లేకుండా వృద్ధి లోకి రావాలని సూచించారు. అవగాహన పరచడమైనది.

## మండల వివోఏలకు ఏపిఎం శిక్షణ





**మెరకముడిదాం మార్చి 5 మేజర్ న్యూస్ :** మండల సమా ఖ్య కార్యాలయంలో జెండర్ మరియు ఆహారం, పోషణ, ఆరోగ్యం, పారిశుధ్యం పైన మండల వెలుగు ఏపీఎం శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సంఘాల సబ్ కమిటీ సభ్యులకు మరియు వివోఏలకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది. . మండలంలో గల అన్ని వివో ఏలకు సంబంధించి వారు నిర్వహించవలసిన కార్యక్ర మాలపై క్షుణంగా వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల ఏపీ ఎంతో పాటు సీసీలు అన్ని గ్రామాల వీఓఏలు పాల్గొన్నాయి.

# ఉత్తమ క్రమశిక్షణ ఉద్యోగికి శ్రీరామరక్ష

- ఎన్ఎంయుఏ రాష్ట్ర అధ్యక్షు శ్రీనివాసరావు



**విజయనగరం (మేజర్ న్యూస్) :** క్రమశిక్షణే ఉద్యోగులకు శ్రీరామరక్ష అని ఎన్ఎంయుఏ రాష్ట్ర అధ్యక్షుడు వై శ్రీనివాసరావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన రెండు రోజుల శిక్షణ తరగతులకు హాజరైన శ్రీనివాసరావు ఎన్ ఎం యు ఏ ఉద్యోగులు క్రమశిక్షణతో విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఉద్యోగులు సమిష్టిగా ఉంటూ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనమైన తర్వాత వచ్చిన మార్పులను వాసా రూల్స్ ప్రకారం జీవోలలో వచ్చిన మార్పులను ప్రభుత్వ ఉద్యోగులు ఏ విధమైన సౌలభ్యం పొందుతున్నారని తెలిపారు.అదే సౌలభ్యం ఆర్టీసీ ఉద్యోగులకు కూడా ఉంటుందని తెలియజేస్తూ ఎన్ ఎం యు ఏ ను రాష్ట్ర ప్రభుత్వం. జీఓ నంబర్ 96 ద్వారా గుర్తింపు సంఘం గా జీవో జారీ చేసిందని. అలాగే 129 జీవో ద్వారా స్టాఫ్ కౌన్సిల్లో అవకాశం కల్పించి డైరెక్ట్ గా ప్రభుత్వానికి సమస్యలు విన్నవించుకోవడానికి అవకాశం కల్పించబడిందని తెలిపారు.

అందుకనే ప్రతి ఒక్కరూ సర్క్యులర్ తెలుసుకొని యాజమాన్యంతో సంప్రదింపులు చేసినప్పుడు సర్యులర్ ప్రకారం మెమోరాండంలో ఇవ్వాలని సూచించారు. వయసుతో సంబంధం లేకుండా మహిళలకు చైల్డ్ కేర్ లీవ్ మంజూరు చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేస్తూ ఆర్థికపరమైన అంశాలను కూడా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివి రమణారెడ్డి, కోశాధికారి. పీవీ మోహన్, జోనల్ అధ్యక్ష కార్యదర్శులు. బి ఎస్ రాములు, ప్రదీప్ కుమార్, జిల్లా కార్యదర్శి. పి జి రాఫెల్ ,జోన్ లో గల 18, డిపోల ముఖ్య నాయకులు వర్క్ షాప్ నాయకులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయించినా, వినియోగించినా జైలుకే : బొబ్బిలి రూరల్ సీఐ ఎస్.శ్రీనివాస్




**రామభద్రపురం, మార్చి 5 (.మేజర్.న్యూస్) :** గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.శ్రీనివాస్ హెచ్చరించారు. స్థానిక పోలీసు స్టేషన్లో గురువారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. ముఖ్యంగా యువత గంజాయి బారినపడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు. ఇప్పటికే గ్రామాల్లో ఈ గంజాయి విక్రయించేవారిపై నిఘా ఏర్పాటు చేశామని, పట్టుబడితే జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నియ ఎమాలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. అలాగే మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ప్రమాదాలు జరిగితే వె మైనర్లను కాకుండా వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని తెలిపారు. అలాగే మద్యం తాగి వాహనాలు నడుపరాదన్నారు. ముఖ్యంగా మహిళలపై ఎవరైనా దాడ లు చేస్తే సహించబోమని తెలిపారు.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలంతా కక్షలు, కార్పణ్యాలకు లోనుకుండా ఐకమత్యంతో ఉండాలని సూచించారు. అలాగే ప్రజలంతా సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులు ఫోన్ చేస్తే ఓటీపీలు చెప్పరాదని సూచించారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిని బాలమణి పిలుపు



**తెర్లాం మార్చి 5 (మేజర్ న్యూస్) :** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని స్త్రీ శక్తి నారీమణులుగా వెలుగొందాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి కేవీ బాలమణి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కేజీబీవీ పాఠశాల జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన మిషన్ శక్తి స్కీమ్ సంకల్ప హబ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి హాజరయ్యారు మిషన్ శక్తి స్కీం సంకల్ప 20 రోజులు ప్రోగ్రాం లో భాగంగా అదేవిధంగా ఈనెల 8న జరుగునున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ కార్యక్రమాల్లో ఆమె భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు అభివృద్ధిలో పయనిస్తున్నారని ఇంకా ధైర్య సాహసాలు ప్రదర్శించి తనను తాను రక్షించుకునే విధంగా ఆలోచన చేసి అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల కేజీబీవీ పాఠశాలలో ఆడో మరియు బాయ్స్ కి మిషన్ శక్తి సంకల్ప స్కీములో ఉన్నటువంటి వన్ స్టాప్ సెంటర్ సర్వీసెస్ కోసం మరియు హెల్ప్ లైన్ నెంబర్స్ కోసం సైబర్ క్రైమ్ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ కోసం అవగాహన కల్పించారు. అలాగే ఇతర శాఖలకు సంబంధించిన అధికారులు ఈ కార్యక్రమంలో భాగస్వాములై మహిళ స్వేచ్ఛ స్వాతంత్ర్యాల పైన అనేక సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిణి కేవీ బాలమణి బాడంగి ఐసిడిఎస్ సిడిపిఓ వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ మరియు కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నగా అంగన్వాడి కార్యకర్తలు వై.శ్రీదేవి ఎం గీతా జి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎండల తీవ్రత దృష్టితో చలివేంద్రాలు ఏర్పాటు : డీడీఓ

**చీపురుపల్లి మార్చి 5 మేజర్ న్యూస్ :** మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకొని శుద్ధమైన త్రాగు నీటి చలివేంద్రాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని చీపురుపల్లి డివిజన్ అభివృద్ధి అధికారి కొత్తకోట హేమసుందరరావు అధికారులకు, సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా గురువారం రాజాం మండలం బొద్దాం గ్రామంలో చలివేంద్రం ప్రారంభించి నట్టు చెప్పారు. గ్రామాలలో ప్రజలు ఎండ వేడిమినుండి తట్టుకోవడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, అలాగే ఆ చలివేంద్రాలలో శుద్ధమైన మంచినీరు అందించాలని కోరడం జరిగిందన్నారు. అనంతరం ఇండ్ల పన్నులు, ట్రేడ్ లైసెన్స్ లు వసూలు విధానాలను పరిశీలించి సకాలంలో పన్నులు వసూలు చేసేవిధంగా కృషి చేయాలని సూచించారు. ఆయనతో పాటు పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



## కోమటిపల్లిలో ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** మండలంలో కోమటిపల్లి గ్రామంలో నేటి నుండి దుర్గాదేవి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దలు తెలిపారు. ఆరవ తేదీ నుండి 8వ తేదీ వరకు ఈ మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పూర్ణ కలశ స్థాపన, అభిషేకాలు, హోమాలు, కనకదుర్గ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున చుట్టుపక్క గ్రామాల వారు పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలనితెలిపారు. 8వ తేదీన అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదము స్వీకరించగలరని కమిటీ నిర్వాహకులు తెలియజేశారు.

## జెండర్‌పై గ్రామ కమిటీలకు శిక్షణ



**కొత్తవలస మార్చి 5 (మేజర్ న్యూస్) :** జెండర్ గ్రామ కమిటీ శిక్షణ కార్యక్రమాన్ని గురువారంమండలం సమాఖ్య కార్యాలయంలో ఏపిఎం ఎ. వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగ అసమానతలు, హింస, వివక్ష పై అవగాహన పెంపు, మహిళల సురక్షిత గమనాన్ని ప్రోత్సాహించడం. కుటుంబం మరియు సమాజంలో మహిళల ఆర్థిక సహకారాదారులుగా గుర్తింపు, మహిళల గృహ సంరక్షణ పనులను గుర్తించడం, పునర్విభజన, వనరులపై మహిళల ప్రవేశం మరియు హింసను తగ్గించడం కోసం మహిళల ఆర్థిక సాధికారతను పెంపొందించడం మొదలగు వాటిపై గ్రామ సంఘం కమిటీలకు ఆరోగ్యం శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ల సహకారంతో జెండరు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమంలో మండలం సమాఖ్య సిహెచ్ లక్ష్మి ప్రసన్న, కె.ప్రమీల, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, కె.వెంకటలక్ష్మి , స్త్రీ శిశు సంక్షేమ శాఖ, సిసిలు అప్పలస్వామి, భారతి, అప్పలనాయుడు, పద్మావతిలు, గ్రామ సంఘం సబ్ కమిటీ మెంబర్లు, విఓఏలు పాల్గొన్నారు.

## రామభద్రపురంలో నాఖా బందీ



**రామభద్రపురం, మార్చి 5 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం ఎస్ఐ వెలమల ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు నాఖాబందీ నిర్వహించారు. మూడున్నర నుంచి ఆరున్నర గంటల వరకు ఈ నాఖాబందీలో ముమ్మురంగా వాహనాలు తనిఖీ చేశారు. ఈ వాహనాల్లో ఎటువంటి మత్తు పదార్థాలు, నిషేదిత వస్తువులు ఉన్నాయో అని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అలాగే హెల్మెట్లు లేని ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ల ఆవశ్యకతను తెలియజేశారు. ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఆటో డ్రైవర్లు కూర్చున్న ముందుసీటులో ప్రయాణీకులను ఎక్కిస్తే ప్రమాదాలు జరుగుతాయని, పరిమితికి మించి ఆటోల్లో ప్రయాణీకులను ఎక్కించవద్దని సూచించారు. అలాగే ఎట్టి పరిస్థిత ఎల్లో మద్యం సేవించి వాహనాలు నడుపరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆర్. అప్పారావు, కానిస్టేబుళ్లు పెంకి నాగార్జునరావు, సురేంద్ర, బాలి విశ్వేశ్వరరావు, విశాల, తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం..

**- ఈ బస్సుల్లో మాత్రమే, ఈ ప్రూఫ్ తప్పనిసరి...**




**హుకుంపేట, మార్చి 5, మేజర్‌న్యూస్:** ఏపీలో పదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఈ నెల 16నుంచి టెన్త్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానుండడంతో.. ఈ పరీక్షలు రాసేందుకు వెళ్లే విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారు. ఈ మేరకు బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతించాలని ఆర్టీసీ యాజమాన్యం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6.42 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు మొత్తం 3,415కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ నెల 16నుంచి ఏప్రిల్ 1వరకు పరీక్షలు రాసే టెన్త్ విద్యార్థుల్ని పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు సిటీ ఆర్డనరీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణానికి అనుమతినిస్తారు.. విద్యార్థులు ఇంటినుంచి పరీక్ష కేంద్రానికి, తిరిగి వెళ్లేందుకు ఉచిత ప్రయాణానికి అనుమతిస్తారు. ఆర్టీసీ బస్సుల్లో కండక్టర్లు టెన్త్ హాల్ టికెట్ చూస్తే చాలని తెలిపారు. గురువారం నుండి రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు ముఖ్య గమనిక :ఈ నెల 16 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానుండగా.. విద్యార్థులకు హాల్ టికెట్స్ జారీ చేయనున్నారు. ఇవాళ గురువారం ఉదయం 11గంటలకు హాల్ టికెట్స్ విడుదల చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం బోర్డు ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అధికారిక వెబ్ సైట్ తో పాటుగా మన మిత్ర వాట్సాప్ నెంబర్ (9552300009),పాఠశాల విద్యాశాఖకు చెందిన లీఫ్ యాప్లో నుంచి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చు'అని అధికారులు తెలిపారు. కేజీబీవీల్లో ప్రవేశాలు :-ఆంధ్రప్రదేశ్లో కేజీబీవీ (కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల్లో )ప్రవేశాలపై అప్డేట్ వచ్చింది. ఈ నెల 12నుంచి కేజీబీవీలో ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తారు.'రాష్ట్రవ్యాప్తంగా జిల్లా విద్యాశాఖ అధికారులు, అదనపు ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్లు, కేజీబీవీల ప్రిన్సిపాళ్లకు ఆదేశాలు జారీ చేశారు. ఆరోతరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లకు, 7నుంచి పదో తరగతి వరకు ఖాళీ ఉన్న సీట్ల భర్తీకి ఏప్రిల్ 1వరకు దరఖాస్తులు తీసుకువాలి. ఎంపికైన విద్యార్థుల జాబితా ఏప్రిల్ 13న విడుదల చేసి, 13 నుంచి విడుదల చేసి, 13 నుంచి 17 వరకు ఆయా విద్యాలయాల్లో విద్యార్థుల ధ్రువపత్రాలు పరిశీలించాలని సమగ్ర శిక్ష అభియాన్ రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలిపారు.

# ఫేక్ ఫేస్‌బుక్ ఖాతాతో మహిళకు వేధింపులు

**- మహిళను ఆన్‌లైన్‌లో అసభ్యంగా వేధించిన**

**- నిందితుడు అరెస్ట్ - సైబర్ క్రైమ్ పోలీసుల వేగవంతమైన దర్యాప్తు - రిమాండ్‌కు తరలింపు**




**మధురవాడ, మార్చి 5, మేజర్‌న్యూస్:** ఆన్‌లైన్ మాధ్యమాల ద్వారా వివాహిత మహిళను అసభ్యకరంగా వేధించిన నిందితుడిని విశాఖ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు అరదండలు వేశారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి, ఆదేశాల తో సైబర్ క్రైమ్ పోలీసులు ఈ కేసును విచారించి నిందితుడిని పట్టుకున్నారు.సైబర్ క్రైం సీఐ భవాని ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం, నగరానికి చెందిన ఒక వివాహిత మహిళకు ఫేక్ ఫేస్‌బుక్ ఖాతా ద్వారా ఓ వ్యక్తి ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపాడు. అనంతరం ఆమె ఫేస్‌బుక్ ఖాతాలో ఉన్న ఫోటోలను డౌన్‌లోడ్ చేసి వాటిని మార్ఫింగ్ చేసి అసభ్యకరంగా మార్చాడు. ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పెడతానని బెదిరిస్తూ తనతో చాటింగ్ చేయాలని ఒత్తిడి తెచ్చాడు. అలాగే అసభ్య పదజాలంతో సందేశాలు పంపుతూ ఆమెను మానసికంగా వేధించాడు. దీనిపై బాధితురాలు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాల ఆధారంగా నిందితుడు కొబ్బరితోట కు చెందిన గరుబిల్లి భాస్కరరావు గా గుర్తించారు. అనంతరం మార్చి 3న అతడిని అరెస్ట్ చేసి చట్టపరమైన ప్రక్రియల అనంతరం రిమాండ్‌కు తరలించారు. ప్రజలకు సైబర్ పోలీసుల హెచ్చరిక సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్‌లను అంగీకరించకూడదని, వ్యక్తిగత ఖాతాలను ప్రైవేట్‌లో ఉంచుకోవాలని సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు. తెలియని వ్యక్తులతో చాటింగ్ చేయడం, అనుమానాస్పద లింక్‌లపై క్లిక్ చేయడం ప్రమాదకరమని హెచ్చరించారు. సైబర్ నేరాలకు గురైతే సైబర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయవచ్చని లేదా టోల్ ఫ్రీ నంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. అవసరమైతే పోలీస్ కమిషనర్ కార్యాలయం నంబర్ 7995095799కు కూడా సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు.

# మద్యం మత్తులో రైలుపై రాయి...!

**- కేబిన్ అద్దం ధ్వంసం,నిందితుడు అరెస్టు**

**రైల్వే స్టేషన్, మార్చి 5, మేజర్‌న్యూస్:** స్పీడుగా కదులుతున్న రైలుపై రాయి విసిరి ఇంజిన్ కేబిన్ అద్దాన్ని ధ్వంసం చేసిన యువకుడిని రైల్వే పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటన ఫిబ్రవరి 28 రాత్రి సుమారు 10 గంటల సమయంలో జరిగింది. కొల్లమ్--విశాఖపట్నం వారాంతపు ఎక్స్‌ప్రెస్ రైలు నగరానికి వస్తున్న సమయంలో, కసింకోట మండలం గవరపేట గ్రామానికి చెందిన కోరుబిల్లి నితిన్ (20) మద్యం మత్తులో రైలుపై రాయి విసిరాడు. రాయి బలంగా తగలడంతో ఇంజిన్ ముందుభాగంలోని కేబిన్ అద్దం పగిలిపోయింది. పెద్ద శబ్దం రావడంతో అక్కడి నుంచి నిందితుడు పరారయ్యాడు. పోలీసుల విచారణలో, నిందితుడు శారదనగర్ ప్రాంతంలో జరిగిన వినాయక వార్షికోత్సవ కార్యక్రమానికి వచ్చి, అనంతరం మద్యం కొనుగోలు చేసి రైల్వే పట్టాల వద్దకు వెళ్లి సేవించినట్లు వెల్లడైంది. మద్యం మత్తులో తల్లిదండ్రులు మందలించిన విషయాన్ని తలచుకుని ఆగ్రహంతో పక్కనే ఉన్న రాయిని తీసుకుని వేగంగా వెళు _న్న రైలుపై విసిరినట్లు అంగీకరించాడు. ఈ ఘటనపై రైల్వే పోలీసు అధికారులు పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేపట్టి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం చట్టపరమైన చర్యల కోసం అతన్ని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. హెచ్చరిక:స్పీడుగా కదులుతున్న రైళ్లపై రాళ్లు విసరడం తీవ్రమైన నేరమని పోలీసులు హెచ్చరించారు. ఇది ప్రయాణికులు, రైల్వే సిబ్బంది ప్రాణాలకు ముప్పు కలిగించే ప్రమాదకర చర్య అని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.




# మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



**డుంబ్రిగుడ, మార్చి 5, మేజర్‌న్యూస్:** ఆదివాసి గిరిజన సంఘం పీపుల్స్ సొసైటీ సౌజన్యంతో గురువారం మండలంలోని రంగిలి సింగి పంచాయతీ కింజెరు గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 140 మంది యాదిగ్రస్తులు పాల్గొనగా వైద్యాధికారి ఎం విజయ్ భాస్కర్ వారికి వైద్య పరీక్ష నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసి వైద్య సేవలు అందించారు. ఆ పంచాయతీలోని ఏడు గ్రామాలకు చెందిన గిరి వ్యాధిగ్రస్తులు పాల్గొని వైద్య సేవలను ఉపయోగించుకున్నారు. మారుమూల గిరిజన గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గాను ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించామని అసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ స్వామి, సిహెచ్ఓ ఎం రూప, ఏఎన్ఎం బి ప్రసన్నకుమారి, గిరిజన సంఘం నాయకులు పి మోహన్ దాస్, వి కేశవరావు, కే దాస్ బాబు, చండల్, తదితరులు పాల్గొన్నారు.

## కిరణ్ ను ఆప్యాయంగా పలకరించిన జగన్



**అరకులోయ, మార్చి 5, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆ పార్టీ సీనియర్ గిరిజన యువ నాయకుడు ఎల్బీ. కిరణ్ ను ఆప్యాయంగా పలకరించారు. అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం. మత్స్యలింగం రెండో కుమారుడు రేగం. చాణక్య వివాహ వేడుకలకు హాజరైన జగన్ నవ్వుతూ కిరణ్ ను పలకరించి కొద్దిసేపు మాట్లాడారు.హెలిప్యాడ్ వద్ద మాజీ ముఖ్యమంత్రి కు యువజన గిరినేత పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికిన అనంతరం ఇద్దరు కలిసి ఫోటో దిగడంతో అక్కడున్న గిరిజన కార్యకర్తల్లో ఉత్సాహాన్ని కలిగించింది. పార్టీ అధినేత నవ్వుతూ పలకరించడం కిరణ్ ను కట్టిపడేసింది.మాజీ ముఖ్యమంత్రి కలయికతో పార్టీ పట్ల మరింత బాధ్యత పెరిగినట్టు ఈ సందర్భంగా ఎల్బీ.కిరణ్ విలేకరులకు తెలిపారు.

## డిగ్రీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**అరకులోయ, మార్చి 5, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులకు గురువారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉమెన్ లీడర్స్ ఇన్ మోడ్రన్ ఇండియా అనే అంశంపై విద్యార్థినీ,విద్యార్థుల మధ్య వ్యాసరచన పోటీలు జరిగాయి.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ సూచనల మేరకు కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ పి. సుందరిరాణి వ్యాసరచన పోటీల సమాచారాన్ని పత్రికలకు విడుదల చేశారు. ఈ పోటీలను ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ సభ్యులు ఎం.అనితకుమారి,కె.అంబిక, కళాశాలకు చెందిన పలువురు అధ్యాపకులు పర్యవేక్షించారు.

# అంధుల పాఠశాలలో గీతం ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమం







**విశాఖ ఎడ్యుకేషన్, మార్చ్ 5, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ విభాగం జాతీయ సేవా పథకం (ఎనఎసఎస్) వలంటీర్ల ఆధ్వర్యంలో గురువారం స్థానిక సాగర్ నగర్‌లోని అంధుబాలికల పాఠశాలలో గీతం ఆర్కిటెక్చర్ డీన్ డైరక్టర్ విభూతి సత్యదేవ్ ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గీతం ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రామ్ ఆఫీసర్ మర్రి జ్యోతి ఆధ్వర్యంలో ఎనఎసఎస్ వలంటీర్లు పాల్గొని పాఠశాల విద్యార్ధులకు ఆరోగ్యం, పరిశుభ్రత, సమాజ సంక్షేమం, టెక్నాలజీ గురించి వివరిస్తూ వివిధ పోటీలను, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పాఠశాల విద్యార్ధులకు కంప్యూటర్ పై అవగాహనతో పాటు డిజిటల్ టెక్నాలజిల గురించి వివరించారు. పాఠశాల విద్యార్ధులకు వైద్య శిభిరాన్ని నిర్వహించడంతో పాటు వ్యక్తిగత భద్రత, పరిశుభ్రత "గుడ్‌టచ్–బ్యాడ్ టచ" అంశాలపై అవగాహన నిర్వహించారు. అంధు విద్యార్ధుల కోసం బ్రెయిలీ అక్షరాల ప్యానెల్, చారిత్రక కట్టడాల స్పర్శ నమూనాలు, స్పర్శ మ్యాప్‌లు చిహ్నాలను ఎనఎసఎస్ వలంటీర్లు స్వయంగా తయారు చేశారు. విద్యార్ధుల జ్ఞానేంద్రియ శిక్షణను మెరుగుపరచడానికి ఒక కూరగాయల తోట, సెన్సరీ గార్డెన్ మరియు చెప్పులు లేకుండా నడిచే సెన్సరీపాత్‌వే ను ఏర్పాటు చేశారు. అంధుల పాఠశాల ప్రిన్సిపాల్ విజయ గీతం ఎనఎసఎస్ వలంటీర్లును అభినందించారు. ఎన్ ఎస్ ఎస్ ద్వారా విద్యార్ధులలో సామాజిక బాధ్యత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐజిబిసి కోఆర్డినేటర్ దివ్యహారిని, ఎన్.ఎస్.ఎస్ వలంటీర్లు, అంధుల పాఠశాల విద్యార్ధులు పాల్గొన్నారు.

## చందనోత్సవం ఏర్పాట్లు పై ఈఓ సమీక్ష



**సింహాచలం, మార్చ్ 5, మేజర్‌న్యూస్:** శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము నందు ఏప్రిల్ 20న జరిగే చందనోత్సవానికి భక్తుల సౌకర్యాలతో పాటు పరిపాలనా పరమైన అంశాలపై గురువారం కార్యనిర్వహణాధికారి జె. వెంకటరావు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఉదయం జరిగిన ఈ కీలక సమావేశంలో భద్రత, ట్రాఫిక్, ఆరోగ్యం మరియు ఇంజనీరింగ్ విభాగాల మధ్య సమన్వయంపై ఈవో చర్చించారు. ఈ సమావేశంలో ఈసౌత్ ఏసీబీ శ్రీనివాసు, గోపాలపట్నం సీఐ సన్యాసినాయుడు, ట్రాఫిక్ సీఐ సురేష్. వాల్తే డిపార్ట్‌మెంట్ అధికారి రామిరెడ్డి, ఫైర్ డిపార్ట్మెంట్ ,జీవీఎంసీ, డెప్యూటీ ఈవో సింగం రాధ ఇంజనీరింగ్ అధికారులు, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారులు పర్యవేక్షణ అధికారులు మరియు సిబ్బంది. పాల్గొన్నారు మధ్యాహ్నం కొండ దిగువన ఉన్న పరిపాలనా భవనంలోస్వచ్ఛంద సేవ చందనోత్సవ రోజున భక్తులకు ఫ్రూట్స్ బిస్కెట్స్ పంపిణీ చేయు స్వచ్ఛంద సేవకులతో. కార్యనిర్వహణాధికారి జె. వెంకటరావు సమావేశమై దిశానిర్దేశం చేశారు. అనంతరం స్వచ్ఛంద సేవ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. దేవస్థానంలో సేవలు అందించే క్రమంలో పాటించాల్సిన నిబంధనలు, భక్తులకు అందించాల్సిన సహాయంపై వారికి పలు సూచనలు చేస్తూ భవిష్యత్ కార్యచరణను వివరించారు. ఈ సందర్భంగా ఈవో గారు మాట్లాడుతూ.. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి చందనోత్సవానికి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.

## గీతం వేధికగా 6 నుంచి "టైకాన్ వైజాగ్ సదస్సు

**విశాఖ ఎడ్యుకేషన్, మార్చ్ 5, మేజర్‌న్యూస్:** టై వైజాగ్ చాప్టర్ యొక్క ప్రతిష్టాత్మకమైన తొలి ఫ్లాగ్‌షిప్ కాంక్లేవ్ (టైకాన్ వైజాగ్–2026) ఈ నెల 6వ తేదీ నుంచి 7వ తేదీ వరకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తారని టై వైజాగ్ అధ్యక్షుడు కళ్యాణ్ ముప్పనేని తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో స్టార్టప్ వ్యవస్థాపకులు, పెట్టుబడిదారులు, కార్పోరేట్ నాయకులు, విధానకర్తలు మరియు సాంకేతిక నిపుణులను ఒకే వేదికపైకి తీసుకురానుందని తెలిపారు. ఇది ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణలు, సాంకేతికత మరియు పారిశ్రామిక అభివృద్ధికి ఒక డైనమిక్ హబ్‌గా బలోపేతం చేయడమే కాకుండా ప్రాంతీయ అభివృద్ధికి తోడ్పడే సహకార ఒప్పందాలకు వేధికకానుందని తెలిపారు. టైకాన్ వైజాగ్ లో డేటా సెంటర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కార్పోరేట్ గవర్నెన్స్, మహిళా పారిశ్రామికవేత్తలు, సుస్థిరత టూరిజం, అగ్రిటెక్ మరియు ఫుడ్‌టెక్ వంటి కీలక అంశాలపై చర్చలు జరుగుతాయని తెలిపారు. ఈ రెండు రోజులలో కీనోట్ ప్రసంగాలు, ప్యానల్ చర్చలు, స్టార్టప్ ఎలివేటర్ పిచ్‌లు, అవార్డుల ప్రధానం మరియు ఎగ్జిబీటర్ ప్రదర్శనలు ఉండనున్నాయని తెలిపారు.

## చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో భావోద్వేగ మేధస్సుపై అంతర్జాతీయ ఉపన్యాసం



**విశాఖ ఎడ్యుకేషన్, మార్చ్ 5, మేజర్‌న్యూస్:** వృత్తిపరమైన విజయానికి భావోద్వేగ మేధస్సు ఎంత ముఖ్యమో వివరిస్తూ అమెరికాలోని ఈ క్యూ ఫర్ పీస్ సంస్థ అధ్యక్షుడు ప్రొఫెసర్ మ్యాట్ పెర్ల్‌స్టీన్ చైతన్య ఇంజినీరింగ్ కళాశాల, మధురవాడలో ఈరోజు ఒక విశిష్ట ఉపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు మరియు విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. వ్యక్తిగత మరియు వృత్తిపరమైన జీవితంలో భావోద్వేగ సమతుల్యత ఎంత ముఖ్యమో తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం ఎంత ఉపయోగకరంగా నిలిచింది. సభలో మాట్లాడుతూ ప్రొఫెసర్ మ్యాట్ పెర్ల్‌స్టీన్ భావోద్వేగ మేధస్సు నాయకత్వం, బృందపని మరియు వృత్తి అభివృద్ధికి అత్యంత అవసరమైన నైపుణ్యాలలో ఒకటని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం మరియు విద్యార్హతలు ముఖ్యమైనవే అయినప్పటికీ, భావోద్వేగాలను నియంత్రించగలగడం, సమర్థవంతమైన సంభాషణ నైపుణ్యాలు, మరియు మంచి సంబంధాలను నిర్మించగలగడం దీర్ఘకాలిక విజయానికి కీలకమని చెప్పారు. అనేక మంది వృత్తిపరులు తమ జీవితంలో ఒత్తిడి, విభేదాలు మరియు అనిశ్చితిని ఎదుర్కొంటారని, అయితే భావోద్వేగ అవగాహన మరియు ఆత్మ నియంత్రణను అభివృద్ధి చేసుకున్నవారు ఈ సవాళ్లను విజయవంతంగా ఎదుర్కొంటారని ఆయన పేర్కొన్నారు. భావోద్వేగ మేధస్సు వ్యక్తులకు ఒత్తిడి సమయంలో ప్రశాంతంగా ఉండటానికి, సరైన నిర్ణయాలు తీసుకోవటానికి కార్యాలయాలలో సామరస్యాన్ని కాపాడుకోవటానికి సహాయపడుతుందని వివరించారు. అలాగే ఈ క్యూ ఫర్ పీస్ సంస్థ ప్రపంచ శాంతి కోసం ముందుగా అంతర్గత శాంతి అవసరమనే సిద్ధాంతాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేస్తోందని ఆయన తెలిపారు. వ్యక్తులు తమ భావోద్వేగాలను నియంత్రించడం, పరస్పర అవగాహన అనుభూతిని పెంపొందించుకోవడం ద్వారా సమాజంలో శాంతిని నెలకొల్పడంలో పాత్ర పోషించగలరని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఈ క్యూ ఫర్ పీస్ సంస్థ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్ ఆధునిక విద్యా వ్యవస్థలో భావోద్వేగ మేధస్సును భాగంగా చేర్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యాసంస్థలు కేవలం మేధస్సు అభివృద్ధిపైనే కాకుండా భావోద్వేగ మరియు నైతిక విలువలపై కూడా దృష్టి పెట్టాలని, ఇవే బాధ్యతాయుత నాయకులను మరియు దయగల వ్యక్తులను తయారు చేస్తాయని ఆయన అన్నారు. విద్యార్థులు తమ దైనందిన జీవితంలో ఆత్మపరిశీలన, భావోద్వేగ సమతుల్యత సానుకూల ఆలోచనలను అలవర్చుకోవాలని ఆయన సూచించారు. ఇవి వృత్తిపరమైన ప్రతిభతో పాటు వ్యక్తిగత శ్రేయస్సును కూడా అందిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సురేష్ అధ్యక్షత వహించారు. ఉప ప్రిన్సిపాల్ డాక్టర్ వి. రాజేష్‌కుమార్ మరియు అకాడమిక్స్ డీన్ డాక్టర్ సునీల్ బాబు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులతో అంతర్జాతీయ నిపుణులు మమేకం కావడం మంచి కార్యక్రమమని వారు అభినందించారు. ఇలాంటి అకాడమిక్ కార్యక్రమాలు విద్యార్థుల దృష్టిని విస్తరించి, నేటి పోటీ ప్రపంచంలో విజయవంతం కావడానికి అవసరమైన భావోద్వేగ మరియు వ్యక్తిగత నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు ప్రేరణనిస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉత్సాహంగా రంగోళీ పోటీలు

**– మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహణ**



**విశాఖ ఎడ్యుకేషన్, మార్చ్ 5, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాలలో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా ఏయూ ఉద్యోగులు, విద్యార్థులకు రంగోళీ పోటీలను నిర్వహించారు. ఏయూ పరిపాలనా భవనం ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ పోటీలలో ఏయూ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని రంగవల్లులను తీర్చిదిద్దారు. ఉత్సవాలు, నిత్యం పుస్తకాలు, ప్రయోగశాలల్లో గడిపే విద్యార్థులు కాస్త విరామం తీసుకుని అందమైన రంగ వల్లులను తీర్చిదిద్దారు. శతాబ్ది శోభను తీసుకువచ్చే విధంగా ఈ కార్యక్రమం సాగింది. కార్యక్రమంలో మెత్తం 50 మంది వరకు పాల్గొని ఉత్సాహంగా ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ ఈ సందర్భంగా విద్యార్థులను, ఉద్యోగులకు అభినందించారు. శతాబ్ది మహిళా దినోత్సవం పురస్కరించుకుని వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. మహిళా అభ్యున్నతి, వికాసాన్ని ప్రతిబింబిస్తూ రంగవల్లులు తీర్చిదిద్దడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రంగవల్లులను తిలకించి వాటిని తీర్చిదిద్దిన వారిని అభినందించారు. ఏయూ ఉపకులపతి సతీమణి జి.పావని స్వయంగా విద్యార్థులు వేసిన ముగ్గులను పరిశీలించారు. ఎంతో సృజనాత్మకంగా ఆలోచన చేస్తూ, మహిళా సాధికారతను ప్రతిబింబిస్తూ వీటిని తీర్చిదిద్దడం పట్ల విద్యార్థులను అభినందించారు. కార్యక్రమాన్ని మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య ఏ. పల్లవి సమన్వయం చేశారు. కార్యక్రమంలో లా కళాశాల ప్రిన్సిపాల్స్ ఆచార్య కె. సీతామాణిక్యం, ఆచార్య ఆర్. పద్మశ్రీ, ఆచార్య ఎం. శశి. డీన్లు కె.రమాసుధ, డి. లలిత భాస్కరి, ఆచార్య వి. వల్లీకుమారి, మేరీ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## 33 వ వార్డులో ఆన్లైన్ వైసీపీ క్యాడర్ రిజిస్ట్రేషన్

**– పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్**



**అక్కయ్యపాలెం, మార్చి 5, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి మరింత బలోపేతం చేసే విధంగా దక్షిణ నియోజకవర్గంలో క్యాడర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఈ నేపథ్యంలో 33 వ వార్డు ముత్తా బత్తుల రమేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆన్లైన్ ప్రక్రియ విధానాన్ని వాసుపల్లి నేరుగా పరిశీలించారు. పలు సూచనలు సలహాలు తెలియజేస్తూ అధిష్టానం ఆదేశాల మేరకు త్వరితగతిన పూర్తి చేయాలని వెల్లడించారు. ప్రతి కార్యకర్తకు వైసీపీలో గుర్తింపు లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. క్యాడర్ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని అన్నారు. రానున్న జీవీఎంసీ ఎన్నికల్లో వైసిపి అఖండ విజయం సాధించే విధంగా ముందుకు వెళ్లాలన్నారు. క్యాడర్ రిజిస్ట్రేషన్ ను ఆన్లైన్లో పొందుపరిచి 14 వార్డులో కూడా త్వరితగతన పూర్తి చేయాలని ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ ఆదేశించారు. తన చిన్న కుమారుడు సాకేత్, శ్రావణి ల నూతన దంపతులను ఆశీర్వదించడానికి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి , అధినేత జగన్మోహన్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన దక్షిణ నియోజకవర్గ వైయస్ఆర్సీపీ శ్రేణులకు పెద్దలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పత్రిరిపిల్లి రాము 33వ వార్డు సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# డివైడర్ ఢీకొని వ్యక్తి మృతి..



**మధురవాడ, మార్చ్ 05, మేజర్‌న్యూస్:** పీఎంపాలెం న్యాయ కళాశాల (లా కాలేజ్) కూడలి వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. మధురవాడ చంద్రం పాలెం కి చెందిన దొడ్డి తులసీరామ్ (41) అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై మధురవాడ నుంచి ఎండాడ వైపు వెళ్తున్నారు. న్యాయ కళాశాల జంక్షన్ సమీపంలో వాహనం వేగాన్ని నియంత్రించలేక డివైడర్ మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఆయన తలకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడు హెల్మెట్ ధరించినప్పటికీ, దానికి లాక్ (స్ట్రాప్) పెట్టుకోకపోవడం, ఆ సమయంలో హెల్మెట్ తల నుంచి విడిపోయి కింద పడిపోయింది. ఫలితంగా తలకు దెబ్బ తగిలి రక్తస్రావమైంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు, ట్రాఫిక్ పోలీసులు వెంటనే స్పందించి బాధితుడిని చికిత్స నిమిత్తం మధురవాడలోని గాయత్రి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జ్యోతిర్గమయ ప్రత్యేక డ్రైవ్

– 15 మంది యాచకులకు ఆసరా




**జగదాంబ, మార్చ్ 05, మేజర్‌న్యూస్:** సమాజంలో నిరాధారంగా జీవనం సాగిస్తున్న వారికి అండగా నిలుస్తూ విశాఖ నగర పోలీసులు మరోసారి మానవీయతను చాటుకున్నారు. నగరంలోని వీధుల్లో భిక్షాటన చేస్తూ జీవనం గడుపుతున్న పలువురు యాచకులను గుర్తించి వారికి ఆశ్రయం కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. నగర పోలీస్ కమిషనర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ డా. శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు "జ్యోతిర్గమయ" పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కంట్రోల్ రూమ్ సి.ఐ. తమ సిబ్బందితో కలిసి నగరంలోని పలు ప్రాంతాల్లో భిక్షాటన చేస్తున్న నిరాశ్రయులను గుర్తించే చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా నగరంలో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న మరో 15 మంది యాచకులను పోలీసులు రక్షించి వారికి తాత్కాలిక ఆశ్రయం కల్పించేందుకు షెల్టర్ హోమ్‌కు తరలించారు. వీరికి అవసరమైన ఆహారం, వైద్య పరీక్షలు, పునరావాసం వంటి సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. సమాజంలో నిరాధారంగా ఉన్నవారికి భరోసా కల్పిస్తూ చేపట్టిన ఈ కార్యక్రమంపై పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి కంట్రోల్ రూమ్ సి.ఐ.తో పాటు కార్యక్రమంలో పాల్గొన్న పోలీసు సిబ్బందిని అభినందించారు. వీధుల్లో ఆశ్రయం లేక జీవనం గడుపుతున్న వారికి సహాయం అందించడమే లక్ష్యంగా "జ్యోతిర్గమయ" కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# తాళాలు వేసిన ఇళ్ళల్లో చోరీలు...

- ముద్దాయి అరెస్ట్ - రూ.13 లక్షల విలువైన బంగారం, వెండి స్వాధీనం - మీడియా సమావేశంలో క్రైం డిసిపి వివరాలు వెల్లడి






**విశాఖ క్రైం, మార్చి 5, మేజర్‌న్యూస్:** తాళాలు వేసి ఉన్న ఇళ్ల ను టార్గెట్ చేసి బంగారం, వెండి వస్తువులు దొంగిలిస్తున్న వ్యక్తిని పెందుర్తి క్రైం పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి సుమారు రూ.13 లక్షల విలువైన 160 గ్రాముల బంగారు వస్తువులు, 700 గ్రాముల వెండి వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.వేపగుంట వరలక్ష్మీనగర్‌కు చెందిన పారిపూడి వెంకటేశ్వరరావు గత ఏడాది డిసెంబర్ 3న కుటుంబ సభ్యులతో కలిసి కృష్ణరాయపురానికి వెళ్లారు. మరుసటి రోజు ఇంటికి వచ్చి చూడగా తలుపు తాళం విరగొట్టి లోపల ఉన్న బీరువా పగలగొట్టి సుమారు 8 తులాల బంగారం, 400 గ్రాముల వెండి వస్తువులు చోరీ అయినట్లు గుర్తించారు. అదేవిధంగా నాయుడు తోట అప్పలనరసయ్య కాలనీకి చెందిన సూరెడ్డి శ్రీనివాస్ ఇంటి తలుపులు విరగొట్టి బీరువాలో ఉన్న సుమారు 15 గ్రాముల బంగారు ఆభరణాలను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. మరో ఘటనలో వేపగుంట వరలక్ష్మీనగర్‌కు చెందిన పప్పు ధర్మేంద్ర తన భార్య డెలివరీ కోసం గోపాలపట్నంలోని ఆసుపత్రికి వెళ్లి కొద్ది రోజుల తర్వాత ఇంటికి రాగా తలుపులు పగలగొట్టి బీరువాలో ఉన్న రూ.5 వేల నగదు, సుమారు 5 తులాల వెండి వస్తువులు, ఇత్తడి పాత్రలు చోరీ అయినట్లు గుర్తించారు.ఈ ఘటనలపై పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు, డీసీపీ క్రైం కె. లతా మాధురి, ఏసీపీ క్రైం ఏ. నరసింహమూర్తి పర్యవేక్షణలో వెస్ట్ సబ్ డివిజన్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ఎం. చంద్ర మౌళి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం దర్యాప్తు చేసి నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు. నిందితుడు ఆది ప్రసాద్ శ్రీను (45), చీడికాడ మండలం మంచాల గ్రామానికి చెందినవాడు. ప్రస్తుతం సింహాచలం ప్రాంతంలో నివాసముంటున్నాడు. అతని వద్ద నుంచి దొంగిలించిన బంగారం, వెండి వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించడంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ఎం. చంద్ర మౌళి,ఎస్సై డి. సూరిబాబు, ఏఎస్ఐ కె. శ్రీనివాసరావు, హెచ్‌సీలు జి. నాగరాజు, వి. పెరయ్యనాయుడు, పీసీలు జి. శ్రీనివాస్, పి. శాంతకుమార్, బి. దేముడునాయుడు, ఏఆర్‌పీసీ ఎల్.కె. తాతారావును ఉన్నతాధికారులు అభినందించారు.

# నిరాశ్రయులకు అండగా సీపీ శంఖబత్రబాగ్చి

- టీఎస్ఆర్ కాంప్లెక్స్‌లో నెల సరుకుల పంపిణీ
- దాతలకు ముందుకు రావాలని పిలుపు
- వసతి గృహ సదుపాయాల మెరుగుదలకు ఆదేశాలు







**ఆశీలమెట్ట, మార్చ్ 05, మేజర్‌న్యూస్:** నగరంలోని టీఎస్ఆర్ కాంప్లెక్స్‌లో ఉన్న ఏయూటిడి, జివిఎంసి నిరాశ్రయుల వసతి గృహంలో నివసిస్తున్న అనాథలు, నిరాశ్రయులకు సహాయం అందించేందుకు దాతలు ముందుకు వస్తున్నారు. గురువారం మధ్యాహ్నం 2.10 గంటల నుంచి 2.50 గంటల వరకు నిర్వహించిన కార్యక్రమంలో నిరాశ్రయులకు నెలకు సరిపడే బియ్యం మరియు ఇతర నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. నగర పోలీస్ కమిషనర్ చేస్తున్న సేవలను ఆదర్శంగా తీసుకుని బ్రైట్ లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ ప్రసన్నకుమార్, లారా ఆటిజం సొసైటీ ప్రతినిధులు కలిసి ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరాశ్రయులు, అనాథలు, ఆరోగ్యం బాగాలేని వారికి అండగా నిలవాలని సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ అమృతహస్తాలతో నిరాశ్రయులకు బియ్యం మరియు ఇతర సరుకులను పంపిణీ చేశారు. సమాజంలో నిరుపేదలు, అనాథలు, నిరాశ్రయులకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ఇలాంటి సేవా కార్యక్రమాలకు మరింత మంది దాతలు ముందుకు రావాలని కమిషనర్ శంఖబత్ర బాగ్చి పిలుపునిచ్చారు. నిరాశ్రయుల వసతి గృహ సంస్థ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ, పోలీస్ కమిషనర్ చొరవ, సహకారంతోనే ఈ వసతి గృహం సక్రమంగా నడుస్తోందని తెలిపారు. కమిషనర్ చేస్తున్న సేవలను చూసి పలువురు దాతలు సహాయం చేయడానికి ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వసతి గృహంలో ఉన్న ఎలక్ట్రికల్ వైరింగ్, ఇతర సదుపాయాలను పరిశీలించిన కమిషనర్, వాటిని మరింత మెరుగుపరచాలని సూచించారు. అవసరమైన మరమ్మతులు, సదుపాయాల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని టూ టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులకు బాధ్యతలు అప్పగించారు. నగరంలో నిరాశ్రయులకు అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటుతున్న పోలీస్ కమిషనర్ చర్యలు పలువురి ప్రశంసలు అందుకుంటున్నాయి.

# అరబిందో ఫార్మా ఫౌండేషన్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభం

**– రూ 10 కోట్లతో ఆధునిక లాబరేటరీ ప్రారంభం – నైపుణ్యాభివృద్ధికి ఉపయుక్తంగా ఏర్పాటు**



**విశాఖ ఎడ్యుకేషన్, మార్చ్ 5, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని రసాయన శాస్త్ర విభాగంలో అరోబిందో ఫార్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అత్యాధునిక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కేంద్రంలో ఏం ఎస్ సి కెమిస్ట్రీ చదువుతున్న విద్యార్థులకు ప్రాయోగిక శిక్షణ అందించేందుకు సుమారు పది కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునిక ఫార్మా యంత్రాలు – ఎచ్ పి ఎల్ సి, జీసీ , డిస్సీ , పి ఎస్ డి మొదలగు పరికరాలు అమర్చబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి.పి. రాజశేఖర్ హాజరై నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు అవసరమైన ఉపాధి నైపుణ్యాలను పెంపొందించడానికి ఈ కేంద్రంలో అందించే శిక్షణ ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. ఈ సేవలను ఏయూ అనుబంధ కళాశాలల విద్యార్థులకు సైతం చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇటువంటి సమీకృత ప్రయోగశాలలు ఎంతో విలువైన ప్రత్యక్ష జ్ఞానాన్ని విద్యార్థులకు అందిస్తాయన్నారు. ఈ సంధ్భంగా అరోబిందో ఫార్మా ఫౌండేషన్ యాజమాన్యం కె . నిత్యానంద రెడ్డి, పి . శరత్ చంద్ర రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. అరోబిందో ఫార్మా ఫౌండేషన్ నుంచి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ యూ. ఎన్.బి. రాజు మాట్లాడుతూ ఏయూ యాజమాన్యానికి ఇటువంటి కేంద్రం ఏర్పాటుకు అనుమతించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. దేశ వ్యాప్తంగా 35 కేంద్రాలలో అరబిందో ఫార్మ సేవలు అందిస్తోందని, 44 వేల మంది సిబ్బంది ఇక్కడ పనిచేస్తున్నారన్నారు. ఔషధ తయారీ రంగంలో క్వాలిటీ కంట్రోల్ ఎంతో కీలక విభాగంగా నిలుస్తుందన్నారు. ఏయూ విద్యార్థులకు ప్రత్యక్ష శిక్షణ, నైపుణ్యాల వృద్ధి చేసే విధంగా ఈ కార్యక్రమం నిలుస్తుందన్నారు. ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.వి.ఆర్ ఎం. రాజు మాట్లాడుతూ ఏయూ రసాయన శాస్త్ర విభాగంలో రూ 11 కోట్ల వ్యయంతో ఈ ఆధునిక స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని అరబిందో ఫార్మ సంస్థ ఏర్పాటు చేసిందన్నారు. శిక్షణ సిబ్బంది, ప్రయోగ పరికరాల నిర్వహణ బాధ్యతలను సైతం అరబిందో ఫార్మ చేపడుతుందన్నారు. కార్యక్రమంలో హెడ్–కార్పొరేట్ క్వాలిటీ డాక్టర్ కె. రామ శ్రీనివాస్, అరోబిందో ఫార్మా ఫౌండేషన్ సంస్థ తరుపున ఎస్ డి సి సెంటర్ హెడ్ మనోహర్ రెడ్డి, మరియు శిక్షణ బృందం పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగాధిపతి ఆచార్య బి.వి.వి. శైలజ, ఏయు మాజీ విసి ఆచార్య జి నాగేశ్వర రావు, ప్రొఫెసర్ సిద్ధయ్య, ఆచార్య బసవయ్య, ఆచార్య శ్యామల తదితర అధ్యాపకులు, సిబ్బంది హాజరయ్యారు. ఖఈ సెంటర్ ద్వారా అత్యాధునిక ఫార్మా యంత్రాలతో ప్రాక్టికల్ ట్రైనింగ్ అందించడం వల్ల ఏం ఎస్ సి కెమిస్ట్రీ విద్యార్థులు ఫార్మా కంపెనీల్లో, ముఖ్యంగా క్వాలిటీ కంట్రోల్ డిపార్ట్మెంట్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు సంపాదించి, ఉద్యోగ అవకాశాలు పెంచుకోవచ్చని అధికారులు వివరించారు. ఈ భాగస్వామ్యం విద్య సంస్థలు–పరిశ్రమల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేస్తూ, విద్యార్థుల ఉపాధి అవకాశాలను పెంచే దిశగా ముఖ్యమైన ముందడుగుగా నిలుస్తుంది.

# 10న విశాఖలో నీటి భద్రతపై అంతర్జాతీయ సదస్సు



**విశాఖపట్నం, మార్చి 5, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం మెట్రోపాలిటన్ ప్రాంతానికి సమగ్ర నీటి భద్రతా ప్రణాళిక రూపొందించే దిశగా ఈ నెల 10న అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం నోవోటెల్ విశాఖపట్నం వరుణ్ బీచ్ లో జరగనుంది. రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వుల మేరకు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ సదస్సు జరుగుతుందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. విశాఖలో పెరుగుతున్న జనాభా, పరిశ్రమల విస్తరణను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్ నీటి అవసరాలు, సరఫరా వ్యూహాలపై చర్చలు జరగనున్నాయి. ఈ సదస్సు ద్వారా నివాస, వాణిజ్య, పారిశ్రామిక రంగాల భవిష్యత్ నీటి అవసరాలను తీర్చేందుకు మూలధన పెట్టుబడి ప్రణాళిక రూపొందించడమే లక్ష్యమని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అమలులో ఉన్న వృత్తాకార నీటి ఆర్థిక విధానాలు, సింగపూర్ తదితర దేశాల అనుభవాలను కూడా ఈ సమావేశంలో పంచుకోనున్నట్లు చెప్పారు. ఈ సదస్సులో నీటిపారుదల సూపరింటెండింగ్ ఇంజనీర్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ జోనల్ మేనేజర్, గ్రామీణ నీటి సరఫరా--పారిశుద్ధ్య విభాగం అధికారులు, అలాగే జలవనరులు, పట్టణాభివృద్ధి, పరిశ్రమలు, పర్యావరణం, భూగర్భజలాలు తదితర విభాగాల అధికారులు పాల్గొననున్నారు.

# బహిరంగ మద్యపానం చట్టరీత్యా నేరం





**అనకాపల్లి, మార్చి 5, మేజర్‌న్యూస్:** పట్టణంలోని కొత్తూరు గ్రామం దగ్గర ఉన్న యర్ర చెరువు వాకింగ్ ట్రాక్ ప్రాంగణంలో మహిళలు, వృద్దులు, ఇతర ప్రజలు సదరు ప్రాంగణంలో నడుస్తుండగా ముగ్గురు మభ్యంబాబులు బహిరంగముగా మద్యం సేవిస్తూ నడిచి వెళ్ళేవారిని కించపరుస్తూ ఇబ్బంది పెట్టగా ప్రజలు పోలీసులకు సమాచారమిచ్చారు. వచ్చిన సమాచారం మేరకు వెంటనే స్పందించి అనకాపల్లి పట్టణ పోలీస్ స్టేషన్ ఇంచార్జి ఇనస్పెక్టర్ జి.అశోక్ కుమార్, ఎస్ఐ డీ.శ్రీనివాసరావు, ఎస్ఐ కె.సంతోష్ కుమార్, ఇతర పోలీస్ సిబ్బంది సంఘటన స్థలాన్ని సందర్శించి సదరు నలుగురు వ్యక్తులును పట్టుకుని సదరు వ్యక్తులచే "బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకూడదని, సేవిస్తే కఠిన చర్యలు తప్పవు" అను ప్లకార్డులను చేత పట్టించి, అక్కడే ట్రాక్ పై నడిచి వెళ్తున్న పాదచారులకు, మహిళలకు క్షమాపణలు చెప్పించారు. తదుపరి సదరు వ్యక్తులపై తగు చట్టపరమైన చర్యల నిమిత్తం అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు రిజిస్టర్ చేయడమైందని ఈ సందర్భముగా అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ ఇంచార్జి సీఐ జి.అశోక్ కుమార్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించు వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాము అని, అటువంటి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# అంబేద్కర్ ఇన్స్టిట్యూట్ లో ప్రపంచ శాంతికి మూలం అంతర్గత శాంతి అనే అంశంపై ఉపన్యాసం



**విశాఖ ఎడ్యుకేషన్, మార్చి 5, మేజర్‌న్యూస్:** అంబేద్కర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ (ఏ ఐ ఏం ఎస్) లో "ప్రపంచ శాంతికి మూలం అంతర్గత శాంతి" అనే అంశంపై అమెరికా లోని ఈ క్యూ ఫర్ పీస్ వరల్డ్‌వైడ్ అధ్యక్షుడు ప్రొఫెసర్ మాట్ పెరెల్‌స్టెయిన్ ప్రసంగించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు, ప్రొఫెసర్ మాట్ పెరెల్‌స్టెయిన్ భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు, సమానత్వం, న్యాయం సామాజిక సామరస్యం కోసం డాక్టర్ అంబేద్కర్ శాశ్వత దృక్పథాన్ని హైలైట్ చేశారు. ఉపన్యాసం చేస్తూ, ప్రొఫెసర్ పెరెల్‌స్టెయిన్ వ్యక్తులు తమలో తాము అంతర్గత శాంతిని పెంపొందించుకున్నప్పుడే నిజమైన మరియు శాశ్వత ప్రపంచ శాంతి ఉద్భవిస్తుందని నొక్కి చెప్పారు. సామరస్య పూర్వక సమాజాలను నిర్మించడానికి భావోద్వేగ సమతుల్యత, కరుణ స్వీయ-అవగాహన అవసరమైన పునాదులు అని ఆయన గుర్తించారు. ఆధునిక ప్రపంచం ఎదుర్కొంటున్న సంఘర్షణలు మరియు సవాళ్లను పరిష్కరించడంలో భావోద్వేగ మేధస్సు, నైతిక నాయకత్వం ఆధ్యాత్మిక అవగాహన యొక్క ప్రాముఖ్యత గురించి కూడా ఆయన మాట్లాడారు. ప్రొఫెసర్ పెరెల్‌స్టెయిన్ మాట్లాడుతూ, విద్యా సంస్థలు యువతలో శాంతి, సానుభూతి బాధ్యతాయుతమైన నాయకత్వం యొక్క విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని, వారు సమాజ భవిష్యత్తును రూపొందిస్తారని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ క్యూ ఫర్ పీస్ సంస్థ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ చల్లా కృష్ణవీర్ అభిషేక్, శాంతి విద్య మరియు భావోద్వేగ శ్రేయస్సును విద్యా ప్రదేశాలలో సమగ్రపరచడం యొక్క ప్రాముఖ్యతను తెలియ చేశారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులు వృత్తిపరమైన సామర్థ్యాన్ని మాత్రమే కాకుండా జీవితం పట్ల సమతుల్య మరియు కరుణా దృక్పథాన్ని కూడా పెంపొందించడానికి సహాయపడతాయని ఆయన పేర్కొన్నారు. ముందుగా, ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ రాజా తాళ్లూరి సమావేశాన్ని స్వాగతించారు. శాంతి భావోద్వేగ సామరస్యం యొక్క సందేశాన్ని వ్యాప్తి చేయడంలో ఈ క్యూ ఫర్ పీస్ తీసుకున్న చొరవకు ప్రశంసలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్స్ చైర్మన్ రాజా రావు కార్యదర్శి కరస్పాండెంట్ జె. ప్రభాకర్ రావు, అధ్యాపక సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అమర్నాథ్ కు అభినందనలు తెలిపిన పెందుర్తి వైసీపీ నాయకులు



**పరవాడ, మార్చి 5, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లా మింది గ్రామంలో పశ్చిమ గోదావరి జిల్లా ప్రాంతీయ సమన్వయకర్త (రీజనల్ కో ఆర్డినటర్) గా నియమితులైన సందర్భంగా గుడివాడ అమర్నాథ్ ని వారి స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి అభినందనలు తెలియచేసిన పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ , వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు ,ఈ కార్యక్రమంలో జి వి ఎం సి వార్డు అధ్యక్షులు మద్ది శ్రీనివాసరావు, మేంటి మహేష్, పూర్ణానంద శర్మ, రాపర్తి మాధవరావు,గండ్రెడ్డి మహాలక్ష్మీనాయుడు మరియు వై.సి.పి ముఖ్య నాయకులు, అనుబంధ విభాగ అధ్యక్షులు , తదితరులు పాల్గొన్నారు.

## మెగా ఉద్యోగ మేళాలో 99 ఉద్యోగాల




**నరసన్నపేట మార్చి 5 మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించాలని ఇచ్చిన ఆదేశాలమేరకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా నరసన్నపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి స్థానిక నరసన్నపేటలోని ఎల్.వీ.ఆర్ డిగ్రీ కళాశాల ఆవరణంలో మెగా జాబ్ మేళా ను గురువారం నిర్వహించారు. ఈ మెగా జాబ్ మేళాకి 15 ప్రైవేటు సంస్థల ప్రతినిధులు హాజరయ్యి ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. దీనిలో 257 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా అందులో 99 మంది వివిధ కంపెనీలలో ఎంపిక అవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిధిగా హాజరైన నరసన్నపేట నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన మాట్లాడుతూ జాబ్ మేళా కి హాజరైన ప్రతి నిరుద్యోగ యువత ఈ ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని గతంలో అభ్యర్థులు కంపెనీల చుట్టూ తిరిగి ఉద్యోగాల కోసం నిరీక్షణ చేయాల్సి వచ్చేదని కానీ ఇప్పుడు నైపుణ్యాభివృద్ధి సంస్థవారే కంపెనీలను మన వద్దకు తీసుకువచ్చి వారికి కావాల్సిన అభ్యర్థులను ఎంపిక చేసుకునే విధంగా పరిస్థితులు మెరుగుపడ్డాయని తెలిపారు. అదేవిధంగా కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ ఎల్.లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ నైపుణ్య అభివృద్ధి సంస్థ అందిస్తున్నటువంటి కార్యక్రమాలను, యువతలో ఉండాల్సిన నైపుణ్యాల యొక్క ప్రాముఖ్యత గురించి వివరిస్తూ ఈ జాబ్ మేళా కి హాజరైనటువంటి ప్రతి ఒక్క నిరుద్యోగ యువత ఈరోజు ఉద్యోగ అవకాశాన్ని పొందాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపల్ ఎమ్.ప్రసాదరావు మాట్లాడుతూ ఏ రంగంలో ఉద్యోగ అవకాశం వచ్చినా సరే దూరం తో సంబంధం లేకుండా అభ్యర్థులు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరచుకావాలని కోరారు, ముందు ఉద్యోగంలో చేరి తర్వాత ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఉరిటి సాయికుమార్, అదనపు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి బి.చంద్రమౌళి , జిల్లా ప్లేస్మెంట్ అధికారి ఎమ్. వంశీకృష్ణ, కళాశాల ఏడి జి.వి జగన్నాథం ఇతర ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పందులకు ఆవాసమైన గాంధీనగర్

**- దోమల వ్యాప్తి తో విష జ్వరాలు..- ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రజలు.- పట్టణ పంచాయతీ..**



**నరసన్నపేట మార్చి 5 మేజర్ న్యూస్ :** నరసన్నపేట పట్టణంలోని గాంధీ నగర్, ప్రశాంతి నగర్, ఇందిరానగర్, హట్కో కాలనీ పరిసర ప్రాంతాలలో పందుల సంచారం అధికంగా ఉందని, గ్రామపంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికుల విజ్ఞప్తి చేస్తున్నారు. పందుల సంచారంతో దుర్వాసన, దోమల వ్యాప్తి అధికంగా ఉండి విష జ్వరాల బారిన ప్రజలు పడుతున్నారని గ్రామపంచాయతీ అధికారులు చర్యలకు ఉపక్రమించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. కొత్త కర్ర చెరువు లోనికి డ్రైనేజ్ వాటర్:: నరసన్నపేట పట్టణంలోని గాంధీనగర్ ప్రశాంతి నగర్ పరిధిలోని కొత్త కర్ర చెరువు ప్రాంతంలోకి ఇందిరానగర్ హట్కో కాలనీ ప్రాంతాల నుండి వస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మెయిన్ పైప్ లైన్ విరిగి కొత్త కర్ర చెరువులోకి ఆ నీరు చేరుతుంది. కొత్త కర్ర చెరువు మొత్తం దుర్గంధ భరితంగా మారింది. దీనివల్ల విపరీతమైన దోమలు పెరిగి స్థానికులు జ్వరాల బారిన పడుతున్నారు. గాంధీనగర్ ప్రశాంతి నగర్ ప్రాంతాలకు చెందిన వారు కొత్త కర్ర చెరువు లో చేరుతున్న మురుగు నీటిని దారి మళ్ళించాలని, అవసరమైన చర్యలు చేపట్టాలని సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ అధికారులకు సోమవారం వినతిపత్రం అందించారు. గ్రామపంచాయతీ అధికారులు ఎటువంటి చర్యలు చేపడతారో అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. అయితే నేటికీ ఎటువంటి చర్యలు చేపట్టలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## ముమ్మరంగా పూడిక తీత పనులు



**సంతబొమ్మాళి,మార్చ్ 5(మేజర్ న్యూస్):** మండలంలో మూలపేట గ్రామంలో గురువారం పంచాయతీ సెక్రెటరీ కోట అనిల్ ప్రభాస్ ఆధ్వర్యంలో పూడికి తీత పనులు నిర్వహించారు. సిసి డ్రైన్లు లో పూడికలు ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్ కి తరలించారు. అలాగే సీసీ డ్రైన్ లో బ్లీచింగ్ చల్లారు. పంచాయతీ సెక్రెటరీ ప్రజలతో మాట్లాడుతూ తమ చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు.

## అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలంపియాడ్ లో మోడల్ విద్యార్థుల ప్రతిభ"



**పాతపట్నం , మార్చి 5(మేజర్ న్యూస్)** స్థానిక పీఎం ఆదర్శ పాఠశాల పాతపట్నం విద్యార్థులు గత సంవత్సరం నవంబర్ 25న జరిగిన అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలంపియాడ్లో ప్రతిభ చూపారు..హనుమంతు హర్షవర్ధన్ 6 వ తరగతి, జన్ని శరత్ 7వ తరగతి విద్యార్థులు బంగారు పతకాలు సాధించగా నక్క ధనుష్ 6వ తరగతి, డి జస్వంత్, 6వతరగతి, జి శ్రీకన్య 7వ తరగతి, పి రోహిత్ 7 వ తరగతి విద్యార్థులు వెండి పతకాలు, ఎమ్ మోక్షిత్ 6 వ తరగతి, ఎల్. లాస్య 6 వ తరగతి, బి డిల్లేశ్వర రావు 7 వ తరగతి, టి లోకేష్ 8 వ తరగతి విద్యార్థులు కాంస్య పతకాలు సాధించారు,అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలంపియాడ్ పరీక్ష లో ప్రతిభ చూపి పాఠశాల కు గర్వకారణంగా నిలిచిన విద్యార్థులకు ప్రిన్సిపల్ రత్నకుమారి వైస్ ప్రిన్సిపల్ ప్రసాద రావు మరియు ఇతర ఉపాధ్యాయులు ప్రశంసించారు. ఈ అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలంపియాడ్ పరీక్ష నిర్వహణ కోసం కృషి చేసిన గణిత ఉపాధ్యాయులు జానకి రావు, రామ లక్ష్మీ, రాంకుమారి లను ప్రిన్సిపల్ రత్నకుమారి ప్రత్యేకంగా అభినందించారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



**నరసన్నపేట మార్చి 5 మేజర్ న్యూస్ :** పోలాకి మండలం పిరియగ్రహారం పంచాయతీ గ్రామం ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శ్రీశ్రీశ్రీ లలితా త్రిపురాంతక విశ్వేశ్వరస్వామి -- లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానం డోల పౌర్ణమి యాత్ర మహోత్సవంలో జనసేన పార్టీ నరసన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ చరిత్ర, మహిమలను ప్రవీణ్ కుమార్ కు తెలియజేశారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, గ్రామస్తులు ఉమ్మడిగా నిర్వహించిన ఈ కార్యక్రమం ఐకమత్య అని పెంచుతుందని, ఇలాంటి కార్యక్రమాలు ప్రతి గ్రామంలో జరగాలని, తన వంతు సహాయ సహకారాలు ఆలయ అభివృద్ధికి అందిస్తానని ప్రవీణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు కూటమి నాయకులు రౌతు రమణ మూర్తి, తుంగణ సురేష్ కుమార్, సుంకరి ప్రసాద్ రావు, నిమ్మడ శాంతరావు, సుంకరి ఆదినారాయణ, సుంకరి అప్పన్న, తలసముద్రం సంతోష్, గురువు అప్పలరాజు, సుంకరి సత్యనారాయణ, దాసరి గోపి, గుజ్జల జగదీశ్, లావేటి కృష్ణరావు, దుబ్బ కోటేశ్వరరావు, మడ్డు అప్పలరాజు, లింగుబేరి రాంబాబు, మడ్డు శ్రీను, పూతి కృష్ణ ప్రసాద్, చింతు శ్యామ్, చింతు బాలకృష్ణ, తుంగణ అప్పన్న, తుంగణ త్రినాథరావు, ముదిలి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సమావేశంలో ఎమ్మెల్యే బగు



**నరసన్నపేట మార్చి 5 మేజర్ న్యూస్:** అసెంబ్లీ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన బ్యాక్వర్డ్ క్లాస్ సంక్షేమంపై సహచర సభ్యులతో కలిసి పాల్గొన్న నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి .రాష్ట్రంలో వెనకబడిన తరగతుల వారి అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎన్నో విధాలుగా కృషి చేస్తుందని బిసి వెల్ఫేర్ కమిటీ సభ్యులు వెల్లడించారు. గురువారం జరిగిన కార్యక్రమంలో నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ బీసీ వర్గాలలో ఇంకా అన్ని విధాల వెనకబడి ఉన్నారని వారిని ఆదుకునే దిశగా చర్యలు తీసుకోవాలని కమిటీ ముందుకు తీసుకువచ్చారు. వారిలో మత్స్యకారులు, చెంచులు, తో పాటు పలు వర్గాలు ఉన్నాయని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. బీసీ వర్గాల అభ్యున్నతికి అందరూ కలిసి పనిచేయాలని నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## అతిసార కట్టడికి ఆగని 'ప్రక్షాళన'

**- క్షేత్రస్థాయిలో జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పర్యవేక్షణ**

**- మండల వీధి, గుజరాతీపేటలో పారిశుధ్య పనుల తనిఖీ**



**శ్రీకాకుళం, మార్చి 5 మేజర్ న్యూస్:** నగరంలో డయేరియా ప్రభావం పూర్తిగా తగ్గుముఖం పట్టేవరకు పారిశుధ్య పనుల్లో ఎక్కడా అలసత్వం వహించకూడదని జాయింట్ కలెక్టర్ నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఆయన నగరంలోని మండల వీధి, గుజరాతీపేట సహా పలు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. క్షేత్రస్థాయిలో మురుగు కాలువల పూడికతీత పనులను స్వయంగా పరిశీలించి, నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా నిరంతరం క్లియర్ చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. నగరపాలక సంస్థ విడుదల చేసిన గురువారం నాటి పారిశుధ్య నివేదిక ప్రకారం, పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయి. ఈ ప్రక్షాళనలో భాగంగా గురువారం 5 ట్రాక్టర్లు, 3 జేసీబీలను రంగంలోకి దించి, 21 ట్రిప్పుల ద్వారా మొత్తం 34 టన్నుల పూడిక, 6 టన్నుల చెత్తను కలిపి మొత్తం 40 టన్నుల వ్యర్థాలను నగర వెలుపలికి తరలించారు. మురుగు నీరు నిల్వ ఉండకుండా సుమారు 1.3 కిలోమీటర్ల మేర కాలువల్లో పూడికను పూర్తిస్థాయిలో తొలగించారు. పర్యటనలో భాగంగా ఇన్చార్జి కమిషనర్ మాట్లాడుతూ, పారిశుధ్య సిబ్బంది ప్రతిరోజూ నిర్దేశిత సమయానికి విధులకు హాజరై వార్డులను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ముఖ్యంగా డయేరియా ప్రభావిత వీధుల్లో బ్లీచింగ్ చల్లడం, క్లోరినేషన్ ప్రక్రియలను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను కోరారు. ప్రజారోగ్యం విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

## ధైర్యంతోనే ఆత్మ రక్షణ..



**శ్రీకాకుళం మార్చి 5 మేజర్ న్యూస్ :** శ్రీకాకుళం పట్టణంలోని ఆదిత్య కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ఆత్మ రక్షణ పై శక్తి టీం ఆధ్వర్యంలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ నారీమణి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ధైర్యంతో మహిళలు ముందుకు సాగాలని, ఆత్మ రక్షణకు అవసరమైన శిక్షణ పొందాలని ఎస్పి పిలుపునిచ్చారు. విద్యార్థులు ప్రదర్శించిన ఆత్మ రక్షణ డెమోను ఎస్పీ ఆసక్తిగా తిలకించారు. డీఎస్పీ వివేకానంద, ఎస్సైలు, శ్రీకాకుళం సర్కిల్ శక్తి టీం ఇంచార్జ్ ఏఎస్ఐ అరుణకుమారి, శక్తి టీం సభ్యులు పాల్గొన్నారు.

## పంచాయతీలో ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలి

- రణస్థలం పంచాయతీ సర్పంచ్ భాను



రణస్థలం, మార్చి 5,మేజర్ న్యూస్ : రణస్థలం మండలం రణస్థలం పంచాయతీ లో పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యమే మహాభాగ్యం లో భాగంగా అనునిత్యం పరిసరాలను శుభ్రం చేపిస్తున్న ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట బానోజీ నాయుడు పంచాయితీ ప్రజల ఆరోగ్యమే ముఖ్యముగా ప్రతిరోజు పంచాయతీని పరిశీలిస్తూ ఉన్నారు. పంచాయతీలో అన్ని గ్రామాలు అన్ని వీధులు శుభ్రంగా ఉండాలనేదే ఆయన ధ్యేయంగా పెట్టుకున్నారు. వేసవి దృష్ట్యా ఎవ్వరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న వేసవి దృష్ట్యా కాలువలు, చెత్తకుప్పలు అన్ని శుభ్రంగా ఉంచాలని, లేనిపక్షంలో ఈగలు, దోమలు పెరిగి ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడే అవకాశం ఉందని అన్నారు. స్థానిక మహిళలు కూడా భాగస్వాములుగా చేసి మన పరిసరాలను మనమే శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.

### బొడ్డేడకు శుభాకాంక్షలు

### తెలిపిన ఏం పి టి సి లు బాబురావు, నాగేష్, శోభనబాబు రవి రాజు



అచ్యుతాపురం:మార్చ్ 5 మేజర్ న్యూస్:వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన బొడ్డేడ ప్రసాద్ కి వైసిపి యలమంచిలి నియోజకవర్గ అచ్యుతాపురం మండలం వైసీపీ ఎంపీటీసీలు నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఏం పి టి సి లు ఈత బాబురావు, నాగిరెడ్డినాగేశరావు, రావి శోభనబాబు, రవి రాజు మాట్లాడుతూ వైసీపీని బలోపేతం చేసి బొడ్డేడ ప్రసాద్ సారధ్యంలో వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రిటైర్డ్ ఆర్మీ ఉద్యోని సత్కరించిన

### అనకాపల్లి జిల్లా ఐద్వా సంఘం అధ్యక్షురాలు పి మాణిక్యం



అచ్చుతాపురం మార్చ్ 5 మేజర్ న్యూస్:ఉద్యోగం విరామనం శుభాకాంక్షలు అభినందన సత్కారం చేసిన ఐద్వా అనకాపల్లి జిల్లా అధ్యక్షులు. పి మాణిక్యం. . ఐద్వా ఆధ్వర్యంలో. సత్కారం చేయడం జరిగింది. మలిరెడ్డి సన్యాసి నాయుడు గారు భార్య కుమారి గారు కి సన్మానం చేయడం జరిగింది. మిలట్రీ సైనికుడిగా. దేశ రక్షణ సేవలో పాల్గొని 28 సంవత్సరాలు ఉద్యోగం చేసి. ఉద్యోగం విరమించుకొని తన సొంత గ్రామానికి. నౌనపర్తి స్వగ్రామానికి విచ్చేస్తున్న సందర్భంల ఐద్వా స్వాగతం సుస్వాగతం పలికి సత్కరించడం జరిగింది. ఈ దేశ రక్షణ కోసం ఎన్నో త్యాగాలు చేసి మన బోర్డర్లో కాపలాదారులుగా దేశ ప్రజల కోసం ప్రాణాల ప్రాణంగా పెట్టి. ఉద్యోగం చేసి. భార్యాబిడ్డలన. సంత గ్రామములో వదిలి దేశం కోసం క్రమశిక్షణ బద్ధంతో ఉద్యోగం చేసి ఎన్నో త్యాగాలు చేసిన సైనికుడు భారతదేశంలో ప్రజలందరూ ప్రశాంతంగా నిద్రపోతున్నారు అంటే. మిలటరీ దళం ఇటువంటి సైనికులు మన దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చి మన దేశాన్ని కాపాడుతున్నందుకు ఐద్వా మహిళా సంఘం ఎంతో గర్విస్తోంది. ఈ కార్యక్రమంలో సునంద మాణిక్యం లక్ష్మి మంగమ్మ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మార్టూరు నూకాలమ్మ పండుగ





- అమ్మవారికి మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజు ప్రత్యేక పూజలు

అచ్యుతాపురం, మార్చి 5:మేజర్ న్యూస్:అచ్యుతాపురం మండలం మార్టూరు గ్రామ ప్రజల ఆరాధ్య దేవత నూకాలమ్మ అమ్మవారి పండుగ గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజు ఆలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే అమ్మవారి దర్శనం కోసం ఆలయం వద్ద భక్తులు బారులు తీరారు. గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. పండుగ సందర్భంగా ఆలయం పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజు గ్రామప్రజలతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. సాయంత్రం ఆలయం వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఉప్పవరం గ్రామంలో

## నిలిచిపోయిన ఉపాధి హామీ పనులు



అచ్చుతాపురం మార్చి 5 న్యూస్:మండలం పరిధిలోని ఉప్పవరం గ్రామపంచాయతీలో రోజ్‌గర్ మరియు అజీవికా మిషన్ (గ్రామిన్) కోసం విక్షిత్ భారత్-గ్యారంటీ (వి బి జి.రామ్ జి పథకం పనులు నిలిచిపోవడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ పనులను బత్తిన రాజు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. అయితే పనుల నిర్వహణలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని గ్రామంలో ఆరోపణలు వినిపిసు_న్నాయి. ఉప్పవరం గ్రామపంచాయతీకి శాశ్వత ఫీల్డ్ అసిస్టెంట్ లేకపోవడంతో బత్తిన రాజును ఆగస్టు 2025లో ఇన్‌చార్జ్ ఫీల్డ్ అసిస్టెంట్‌గా ప్రభుత్వం నియమించింది. అనంతరం 2026 ఫిబ్రవరి నెలలో టెక్నికల్ అసిస్టెంట్ రమేష్‌తో కలిసి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పనులను ప్రారంభించారు. అయితే పనులు ప్రారంభమైన కొద్ది రోజులకే కొంతమంది రాజకీయ ఒత్తిళ్లు, బెదిరింపులు చేసినట్లు సమాచారం. దీంతో బత్తిన రాజు భయపడి 24-02-2026 నుండి 02-03-2026 వరకు జరిగిన పని దినాలకు తనకు ఎటువంటి సంబంధం లేదని, ఆ రోజుల వర్క్ షీట్లపై తాను సంతకం చేయనని ప్రకటించినట్లు తెలిసింది. ఈ పరిణామాల నేపథ్యంలో 04-03-2026 నుండి ఉప్పవరం గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పనులు పూర్తిగా నిలిచిపోయాయి. పనులు ఆగిపోవడంతో గ్రామంలోని పేద కార్మికులు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఇప్పటికే డిప్యూటీ ఎం.పి.డి.ఓకు గ్రామస్తులు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అధికార యంత్రాంగం వెంటనే స్పందించి పరిస్థితిని పరిశీలించి, ఉప్పవరం గ్రామంలో ఉపాధి హామీ పనులను తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అదేవిధంగా పనుల నిర్వహణలో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అవకతవకలపై కూడా పూర్తి స్థాయి విచారణ జరిపించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## వైయస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడమే ధ్యేయం



మునగపాక మార్చి 5 మేజర్ న్యూస్: రాష్ట్ర వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేయడం ధ్యేయంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ అన్నారు, జిల్లాలో ఉన్న ఏడు నియోజకవర్గాలలో రానున్న స్థానిక ఎన్నికలలో వైసిపి అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త సైనికులు వలె పనిచేసే, కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ,పథకాలు,నిరుద్యోగ భృతి,పిఎం కిసాన్, 18 సంవత్సరాల నిండిన మహిళలకు,ఆసరా పథకం, తదితర వ్యతిరేక పథకాలను ప్రజలలోనికి విరివిగా తీసుకువెళ్లాలని అన్నారు, వక్రబుద్ధితో మునగపాక మండలాన్ని నక్కపల్లి రెవెన్యూ డివిజన్లో చేరిస్తామని అనగానే మనమందరం ఉమ్మడిగా వ్యతిరేకించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి మునగపాక మండలాన్ని అనకాపల్లి డివిజన్ లో ఉంచుకొని మన అందరి సహకారంతో విజయం సాధించామని అన్నారు, వైసీపీ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని, నేను ఇంతటి స్థాయికి వచ్చాను అంటే మీ అందరి సహకారంతోనే నేను ఈ స్థాయికి ఎదిగి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో పదవులు చేయబడుతున్నానని బొడ్డేడ ప్రసాద్ అన్నారు, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, సర్పంచులు దిమ్మల అప్పారావు, బొడ్డేడ శ్రీనివాసరావు, కర్రీపెద్ద అబ్బాయి, సుందరపు తాతాజీ, ఇందల సింహాచలం నాయుడు, నాయకులు ఆడారి కాశి బాబు,పెతకం శెట్టి రామ జోగినాయుడు, మల్ల కనుమ నాయుడు, మొల్లేటి నారాయణరావు,పిట్ల మంగారెడ్డి,కాంగ్రేగుల జగన్, చీర రవణమ్మ, బి శెట్టి ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

## అనకాపల్లి పోలీసులు భద్రతా తనిఖీలు.




అనకాపల్లి, మార్చి 5, మేజర్ న్యూస్: రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోప్పాక, రాజుపాలెం, వల్లూరు గ్రామాల్లో ఉన్న ఫైర్‌క్రాకర్ తయారీ, నిల్వ యూనిట్లలో పోలీసులు బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనకాపల్లి డీఎస్పీ ఎం. శ్రావణి నేతృత్వంలోని బృందం లైసెన్స్ చెల్లుబాటు, స్టాక్ స్థాయిలు, స్టాక్ రిజిస్టర్లతో సరిపోల్చారు, అగ్ని ప్రమాద భద్రతా నిబంధనల పాటించడం విషయం పై తనిఖీ చేశారు. తయారీ, స్టోర్ యూనిట్ల మధ్య దూరాలు కొలిచి, అగ్ని ప్రమాద భద్రతా పరికరాలను, వాటి పని తీరును పరీక్షించారు. మరో తనిఖీలో అనకాపల్లి డిఎస్పి శ్రావణి మామిడిపాలెంలోని ఎం/ఎస్ ద్వారక ఎంటర్‌ప్రైజెస్ మ్యాగజైన్‌ను సందర్శించారు. మ్యాగజైన్‌లో చెల్లుబాటులో ఉన్న పీఈఎస్ఓ లైసెన్సులు, సరైన భద్రతా చర్యలు, భద్రమైన ప్రాంగణం ఉన్నట్లు తేలింది. స్టాక్ స్థాయిలు (నైట్రోజన్ మిక్చర్, డిటోనేటర్ ఫ్యూజ్, డిటోనేటర్లు, సేఫ్టీ ఫ్యూజ్ వైర్ ) అనుమతించబడిన పరిమాణంలో ఉన్నాయి. మ్యాగజైన్ ప్రాంగణంలో విద్యుత్ లైన్లు లేవు, 6 లైటనింగ్ కండక్టర్లు పిడుగు ప్రమాదాన్ని తప్పించే సాధనాలు ఏర్పాటు చేసారు. అగ్ని ప్రమాద భద్రతా చర్యలు (వాటర్ పిట్స్, సాండ్ బకెట్స్, ఫైర్ ఎక్స్‌టింగుషర్స్) ఉన్నాయి. మ్యాగజైన్ ప్రదేశం ఫెన్సింగ్, సెక్యూరిటీ పర్సనల్‌తో భద్రంగా ఉంది. భద్రతా నిబంధనలు, నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చూడటమే ఈ తనిఖీల లక్ష్యమని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ స్టేషన్ సీఐ జి.అశోక్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవాడలో సహకార మార్కెట్ 13వ సర్వసభ సమావేశంలో



**- మాడుగుల మండలం పి ఏ సి ఎస్ ఛైర్ పర్సన్స్**

**మేజర్ మార్చ్ 5 మేజర్** :విమాడుగుల విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకారం మార్కెట్ సంఖ్య మార్క్ షెడ్ వారి ఆధ్వర్యంలో 13వ సర్వసభ సమావేశానికి మాడుల మండలం నుంచి కింతలి పి ఎస్ ఎస్ అధ్యక్షులు మరియు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఉండూరు దేవుడు మాడుగుల పి ఎస్ ఎస్ చైర్ పర్సన్ కొట్నాల త్రినాధరావు వీర నారాయణ ము. పి పిఏసిఎస్ చైర్ పర్సన్ ప్రతివాడ వరహాలు నాయుడు కే జే పురం పిఏసిఎస్ చైర్ పర్సన్ సిరగడం ఆది బాబు ఈ సమావేశానికి హాజరయ్యారు మార్క్ పెడ్ చైర్మన్ కురోతు బంగార్రాజు అధ్యక్ష తన జరిగిన ఈ కార్యక్రమంలో రామకృష్ణ నాయుడు తులసి రెడ్డి శశిభూషణ్ రెడ్డి ఆఫ్కాబ్ సీఈవో తో పాటు రాష్ట్రంలో ఉన్న కోఆపరేటివ్ సొసైటీ పర్సన్ సీఈఓ లు సుమారుగా ఈ కార్యక్రమానికి 800 పైగా హాజరై ఈ సమావేశంలో చర్చించారు 2025 26 సంవత్సరంలో సుమారుగా 6000 కోట్లతో ఆధ్వర్యంలో ధాన్యాలు స్వీకరించడం జరుగుతుంది ప్రభుత్వం ప్రకటించిన కనీస మతతుధారతో కందులు మినుములు పెసలు శనగలు జొన్నలు సభ్యులు మొక్కజొన్నలు రాగులు, కొర్రలు తదితర వాణిజ్య పంటలను కొనుగోలు చేసి విత్తనాలు చేయడం జరుగుతుంది దీనిద్వారా పొగాకు రైతులని మద్దతు ధరతో కూటమి ప్రభుత్వం ఆదేశం ప్రకారం రైతులకు నుంచి పొగాకు స్వీకరణ ద్వారా చేపట్టడం జరుగుతుంది దీని ద్వారా పిఎస్ఎస్ రైతులందరికీ ఎరువులు సప్లై సప్లై విషయంలో కలెక్టర్ ఆదేశాల ప్రకారం పంపిణీ చేయడం జరుగుతుందని ఇటుపైనా ఇంకా రైతులకు కో-ఆపరేటివ్ సొసైటీలు రైతు సేవా కేంద్రాల ద్వారా ఎరువులన్నీ తీసుకునిలా రైతులు మెరుగైన సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా తెలియజేయడం జరుగుతుంది. అలాగే సొసైటీల ద్వారా పశువులు కు తక్కువ ధరకే మంచి పుష్కరణ పశుదాన సప్లై చేయడం కోసం జరుగుతుంది దానికి చైర్మన్ గారు చైర్మన్ అంగీకారం కూడా తెలియజేశారు సొసైటీల ద్వారా అమ్ముతున్న ఎరువులు ఇదివరకు ఇస్తున్న దాని కంటే పెంచాలని చైర్మన్ కావడం జరిగింది అలాగే డీసీఎంఎస్ చైర్మన్లు కూడా వారికి క్రెడిట్ లోన్లు లిమిట్ పెంచాలని కూడా వివిధ జిల్లాల డీసీఎంలు చైర్మన్లు కూడా కోరడం జరిగింది జరిగింది దానికి చైర్మన్ అంగీకారం కూడా తెలియజేశారని కో-ఆపరేటివ్ చైర్మన్లు వారన్నారు

# టిబి, క్షయ వ్యాధిపై అవగాహన



**మునగపాక మార్చి 5 మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండలంలో ఎన్నిక కాబడిన టిబి ముక్త్ పంచాయితీల సెక్రటరీలు మరియు వైద్య ఆరోగ్య సిబ్బంది సమావేశం నిర్వహించారు,ఈ సమావేశంలో మునగపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్.విమలగిరి మాట్లాడుతూ, క్షయ వ్యాధి లక్షణాలు, వ్యాధి తీవ్రతను తగ్గించుటకు అందిస్తున్న చికిత్స గురించి వివరించారు. టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అన్ని పంచాయతీల్లో అనుమానితులకు క్షయవ్యాధి పరీక్షలు నిర్వహించి, తద్వారా నిర్ధారణ అయినా వారందరికీ పూర్తి చికిత్స ద్వారా నయం చేయవచ్చు అని, పోషకాహారం కూడా అందించడం జరుగుతుంది అని తెలియజేశారు. అనకాపల్లి జిల్లా క్షయ వ్యాధి నివారణ కార్యాలయం పిపిఎం ఎల్లాజీ, టిబి ముక్త్ పంచాయతీలుగా ఎన్నిక కాబడిన వెంకటాపురం, మల్లవరం, మూలపేట , రాజుపేట పంచాయతీ ల కార్యదర్శులతో మాట్లాడుతూ టిబి ముక్త్ పంచాయతీలు ఎన్నిక విధానం గూర్చి తెలియజేసి, వ్యాధి నిర్మూలనకు అందరి సహకారం అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునగపాక కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆర్.దేవకాంత, టిబి సూపర్వైజర్ వెంకటరమణ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

## పాయకరావుపేటలో ఎంపీ, మాజీ మంత్రులు పర్యటన



**పాయకరావుపేట మార్చ్ 5 మేజర్ న్యూస్.**పాయకరావుపేటలో రాజకీయ ప్రముఖులు పర్యటించారు. వైసీపీ నాయకులు జగతా శ్రీను, పాయకరావుపేట పంచాయితీ ఉప సర్పంచ్ జగతా భవాని దంపతుల నూతన గృహప్రవేశానికి ప్రముఖులంతా హాజరయ్యారు. హాజరైన వారిలో పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత రాజ్యసభ సభ్యులు గొల్ల బాబూరావు, మాజీ మంత్రులు గుడివాడ అమర్నాథ్, దాడిశెట్టి రాజా, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్, మాజీ ఎమ్మెల్సీ డి.వి. సూర్యనారాయణ రాజు, వైసీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, యనమల కృష్ణుడు ఉన్నారు. వారి వెంట వైసిపి రాష్ట్ర కార్యదర్శులు చిక్కాల రామారావు, వీసం రామకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా, పార్టీ మండల అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాసరావు, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చోడిపిల్లి శ్రీనివాసరావు, దేవవరపు రాజేష్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లి లో పి.ఆర్.టి.యు.సభ్యత్వ నమోదు



**నక్కపల్లి ,మార్చి5,మేజర్ న్యూస్:**మండలంలో పలుపాఠశాలల్లో పి.ఆర్.టి.యూ సభ్యత్వనమోదు చెపట్టారు.గురువారం జిల్లా అధ్యక్షుడు గోపీనాథ్ ఆదేశాలమేరకు మండలశాఖ పి ఆర్.టి.యూ అధ్యక్ష కార్యదర్శులు టి.వి.రమణ, ప్రగడ శివాజీల ఆధ్వర్యంలో చేపట్టారు. పెదబోదుగల్లం,నక్కపల్లి,ఉపమాక,నరసాపురం, రాజయ్యపేట తదితర పాఠశాలలో ఉత్సాహంగా చేపట్టడం జరిగిందని వారు తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు అడిగిన సమస్యలను జిల్లా,రాష్ట్రప్రతినిధులకు తెలియజేసి వీలయినంతత్వరగా సమస్యలను పరిష్కరించడానికి కృషిచేస్తామని వారు తెలిపారు.సమస్యలు ఉంటే నేరుగా తమకు తెలియజేయాలని వెంటనే పరిష్కరించడానికి తమ సంఘం ముందే ఉంటుందని వారు తెలిపారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో యూనియన్ సభ్యులు వెలగా శేఖర్, సి.హెచ్.ప్రసాద్,రవి,నాగేశ్వరరావు సుబ్బారావు,సి.హెచ్.శ్రీను, పి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు






**- జిల్లావ్యాప్తంగా విద్యార్థినులకు చైతన్య కార్యక్రమాలు.**

**అనకాపల్లి, మార్చి 05, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8) పురస్కరించుకుని, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో "మహిళా సాధికారత వారోత్సవాలు" అత్యంత ఉత్సాహంగా జరుగుతున్నాయి. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో విద్యార్థినులకు ఆత్మరక్షణ, చట్టాలపై అవగాహన, సామాజిక అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.మాకవరపాలెంలో నర్సీపట్నం రూరల్ సిఐ రేవతమ్మ, ఎస్సై దామోదర్ నాయుడు, శక్తి టీమ్ సంయుక్తంగా భీమబోయినపాలెం కెజిబివి పాఠశాలలో విద్యార్థినులకు ఆత్మరక్షణ విద్యలపై శిక్షణ ఇచ్చారు. నక్కపల్లిలో ఎస్సై షాహిబా అంజుమ్ ఆధ్వర్యంలో రాజయ్యపేట జెడ్పీహెచ్ పాఠశాల, కెజిబివిలలో సోషల్ మీడియా దుర్వినియోగం, సైబర్ క్రైమ్స్, డ్రగ్స్ అలవాట్లకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. కెజిబివిలో నిర్వహించిన ఫ్లాష్ మాబ్ ఆకట్టుకుంది. పాయకరావుపేటలో సిఐ అప్పన్న, ఎస్సై రమణ నేతృత్వంలో గర్ల్స్ హైస్కూల్లో బాక్సింగ్ లెజెండ్ ఎం.సి. మేరీ కోమ్ బయోపిక్ చిత్రాన్ని ప్రదర్శించి విద్యార్థినుల్లో స్ఫూర్తిని నింపారు.అచ్యుతాపురం:లో ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో ఎస్సై పోషణ గౌరీ మహిళా భద్రత, సాధికారత ప్రాముఖ్యతపై ప్రత్యేక వీడియోలను ప్రదర్శించారు.యలమంచిలి, రావికమతంలలో ఎలమంచిలి టౌన్ ఎస్సై సావిత్రి, రావికమతం ఎస్సై రఘు వర్మ ఆధ్వర్యంలో పోక్సో చట్టం, గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ అంశాలపై వీడియోల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరవాడలో పరవాడ ఎస్సై మహాలక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక ఎస్సీ గర్ల్స్ హాస్టల్లో విద్యార్థినుల కోసం మహిళా సాధికారతపై స్ఫూర్తిదాయకమైన చిత్రాన్ని ప్రదర్శించారు. అలాగే సుమేధా స్కూల్ విద్యార్థులు మహిళా సాధికారత ఇతివృత్తంతో ప్రదర్శించిన నాటిక అందరినీ ఆలోచింపజేసింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ మహిళలు, విద్యార్థినులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, ఎలాంటి భయం లేకుండా ఆత్మవిశ్వాసంతో లక్ష్యాల వైపు సాగాలని పిలుపునిచ్చారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, ఆత్మహత్యల వంటి ఆలోచనలు చేయకూడదని కౌన్సెలింగ్ ఇచ్చారు. ?ఈ కార్యక్రమాల్లో సిఐలు మల్లికార్జున రావు, చంద్రశేఖర్, ధనుంజయ రావు, కోటేశ్వరరావు, మురళి, రేవతమ్మ, అప్పన్న, ఎస్సైలు మహాలక్ష్మి, దామోదర్ నాయుడు, షాహిబా అంజుమ్, రమణ, సావిత్రి, పోషణ గౌరీ, రఘు వర్మ, ఇతర పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దనిశెట్టి బాబురావును పరామర్శించిన ఎంపీ గొల్ల బాబురావు



**పాయకరావుపేట మార్చ్ 5 మేజర్ న్యూస్:**వైసిపి నాయకులు ధనిశెట్టి బాబురావు ఇటీవల అనారోగ్యంతో విశాఖపట్నం ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చారు.ఈ సందర్భంగా ధనిశెట్టి బాబురావును గురువారం ఎంపీ గొల్ల బాబూరావు పరామర్శించారు.ఈ మేరకు బాబురావు ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎంపీ గొల్ల బాబురావు తో పాటు వైసిపి జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా,నక్కపల్లి మండలం పార్టీ అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి శీరం నరసింహ మూర్తి ,మాజీ మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చొడిపల్లి శ్రీను ,కొంకిపూడి రామకృష్ణ,పెనుముచ్చు నాగేశ్వరావు తదితరులు దనిశెట్టి బాబురావును పరామర్శించారు.